ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి ప్రకాశం
మంగళవారం 2, జనవరి 2024


మంత్రి సురేష్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరిస్తున్న కార్మికులు

మంత్రి సురేష్‌కు సమ్మె సెగ

ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు

వినతిపత్రం అందజేసిన మున్సిపల్ కార్మికులు

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 1 : మంత్రి సురేష్‌కు మున్సిపల్ కార్మికుల సమ్మె సెగ తగిలింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్(సీఐటీయూ) చేపట్టిన సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరింది. నిరసనలో భాగంగా మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద నుంచి చేపట్టిన కార్మికుల ర్యాలీ సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయం వరకు సాగింది. కార్మికులు మంత్రికి వినతిపత్రం అందించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్పటికే అక్కడ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంత్రిని కలిసేందుకు భారీగా జనం వచ్చారు. ఇదే సమయంలో సమ్మె చేస్తున్న కార్మికులు వచ్చి ఆందోళనకు దిగడంతో గందరగోళం నెలకొంది. తర్వాత లోపలికి అనుమతించడంతో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. తాము అనేక రకాలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. దీనిపై మంత్రి సురేష్ మాట్లాడుతూ మంగళవారం జరిగే కేబినెట్ సమావేశంలో మాట్లాడుతామని తెలిపారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని, మంగళవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో అంగన్‌వాడీలు, సమగ్రశిక్ష, మునిసిపల్ కార్మికుల సమ్మెలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న హెవీ వెహికల్స్ డ్రైవర్లకు, శానిటేషన్ వాహన డ్రైవర్లకు, అండర్‌గ్రౌండ్ కార్మికులకు, మలేరియా కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఈ నెల నుంచి రూ.6వేలు పెంచుతామని జీవో జారీచేసినట్లు తెలిపారు. అలాగే విజయవాడలో జరిగే మంత్రివర్గ సమావేశంలో సీఐటీయూ, మునిసిపల్ కార్మికుల రాష్ట్రనాయకులతో మాట్లాడి కార్మికుల 13 డిమాండ్లపై చర్చిస్తామని తెలిపారు. దీనిపై సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మంత్రి సురేష్ హామీలతో సమ్మె విరమించారని, సమస్యలన్నీ పరిష్కారమైనట్లు ప్రచారం జరుగుతోందన్నారు. గతంలో అనేకసార్లు మాటల రూపంలో హామీలు ఇచ్చారని, కానీ జీవో రూపంలో అమలుచేయలేదని చెప్పారు. మునిసిపల్ కార్మికుల సమ్మె విరమించలేదని, యథాతథంగా కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేసే వరకు ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు.

అంగన్ వాడీల ఆందోళన


ఒంగోలులో మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కారును అడ్డుకున్న అంగన్‌వాడీలు

మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయింపు

21వ రోజుకు చేరిన సమ్మె

సీఎంతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

ఒంగోలునగరం, జనవరి 1 : డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరింది. స్థానిక ప్రకాశం భవనం వద్ద రిలే దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్సు అండ్ హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులు మంజూరు చేయాలని, కనీస వేతనాలు అమలుచేయాలన్న న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవటం శోచనీయమన్నారు. జనవరి ఫస్ట్ కానుకగానైనా ముఖ్యమంత్రి తమ డిమాండ్లను పరిష్కరిస్తారని ఆశించామన్నారు. ప్రభుత్వ మొండివైఖరి కారణంగా రాష్ట్రంలోని 16వేల మంది అంగన్‌వాడీలు రోడ్డున పడ్డారని చెప్పారు. అనంతరం యూనియన్ నాయకులు మంత్రి సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆగబోదని స్పష్టం చేశారు. కాగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీల దీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేవీ సుబ్బమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా నాయకులు హేమీమా, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

జోష్ రివర్స్

వైసీపీలో కనిపించని కొత్త సంవత్సర వేడుకలు

టీడీపీ నేతల వద్దకు అభిమానుల క్యూ

మరో రెండునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో ప్రధాన పార్టీల నేతలంతా ఈ పర్యాయం నియోజకవర్గంలో ఉండి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రజలను కలిసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ వైసీపీలోని చాలామంది ముఖ్యులు ఈ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఆ పార్టీ అధిష్ఠానం చేపట్టిన అభ్యర్థుల ఎంపిక లొల్లి తారస్థాయికి చేరటమే కారణమని తెలుస్తోంది. వేడుకల్లో పాల్గొన్న నాయకుల వద్ద కూడా పెద్దగా అభిమానుల సందడి కనిపించలేదు. చాలామంది ద్వితీయశ్రేణి నాయకులు కార్యకర్తలు కూడా నేతలను కలవలేదు. అదేసమయంలో టీడీపీ నేతల వద్ద ఆ పార్టీశ్రేణులు, అభిమానుల హడావుడి గతంకన్నా అధికంగా కనిపించింది. ఈ ఏడాది ప్రభుత్వ ఉద్యోగులు టీడీపీ నేతల ఇళ్లకు వచ్చి కలిసి శుభాకాంక్షలు తెలపటం విశేషం. కొన్ని నియోజకవర్గాల్లో అయితే వైసీపీ శ్రేణులుగా ముద్రపడ్డ వారు కూడా టీడీపీ ఇన్‌చార్జిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు) ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేతల శిబిరాలు వెలవెలబోయాయి. ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలతోపాటు పలువురు నేతలు వేడుకల్లో పాల్గొనలేదు. మరోవైపు టీడీపీ నేతల వద్దకు క్యూకట్టారు. ఈ పర్యాయం అనేకమంది టీడీపీ నేతలను అధికారులు, ఉద్యోగులు బహిరంగంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి సురేష్‌కు అసమ్మతి సెగ

కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి సురేష్ ఆ నియోజకవర్గ పార్టీశ్రేణులకు అందుబాటులో ఉండేవిధంగా ఒంగోలు కేంద్రంగా తన కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్నారు. సింగరాయకొండ మండలంలో రెండు వర్గాలుగా ఉన్న ఆ పార్టీ వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డిలు అనుచరులతో పోటాపోటీగా వచ్చారు. మంత్రి సురేష్ వద్ద అశోక్‌కుమార్‌రెడ్డికి ఇచ్చిన ప్రాధాన్యత తనకు ఇవ్వకపోవటంపై రవికుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరికి ఆయన మంత్రిని కలవకుండానే వెనుదిరుగుతూ 'రేపు పోటీ చేస్తావు కదా చూస్తా' అంటూ బెదిరింపు పలుకులతో ఆగ్రహావేశాలు వ్యక్తం చేయటం గమనార్హం. చాలాసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. డాక్టరు వెంకయ్య అనుచరులు కూడా ఎక్కువ మంది ఆవైపు రాలేదు. సాధారణ కార్యకర్తలు, ఉద్యోగుల హడావుడి మాత్రం కనిపించింది. ఇక టీడీపీకి చెందిన ఎమ్మెల్యే స్వామిని ఆయన స్వగ్రామమైన నాయుడుపాలెంలోని గృహంలో కలిసేందుకు టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఆయనతో పాటు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, ఆయన తండ్రి నాయుడుపాలెం సమీపంలోని కంపెనీ వద్ద ఉండగా అక్కడకు పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కలిశారు.

> **స్థానికంగా లేని ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు**
>
> **ఫోన్‌కు కూడా దూరంగా మద్దిశెట్టి**
>
> **మంత్రి సురేష్‌కు తగిలిన గ్రూపుల సెగ**
>
> **కనిగిరిలో అన్న క్యాంటీన్‌కు విరాళాలు**
>
> **టీడీపీ నేతలను ఉద్యోగులు, అధికారులు కలవటం ప్రత్యేకం**
>
> **దర్శిలో జనసేన వేడుకల హడావుడి**

ఫోన్‌లో కూడా దొరకని మద్దిశెట్టి

ఈసారి వైసీపీ టికెట్ లభించదని భావిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కానీ, ఆయన సోదరుడు కానీ దర్శిలో వేడుకలకు దూరంగా ఉన్నారు. ఫోన్‌కు కూడా అందుబాటులో లేకపోవటం చర్చనీయాంశమైంది. వైసీపీ టికెట్ లభించే అవకాశం ఉన్న మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, ఆయన తల్లి, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మతో కలిసి దర్శిలోని తన నివాసంలో వేడుకలు జరుపుకొన్నారు. జనసేన నేత గరికిపాటి వెంకట్ వద్ద కూడా అభిమానుల హడావుడి అధికంగా కనిపించింది. ఆయన కార్యాలయంలో ఉండగా పెద్ద సంఖ్యలో అభిమానులు కలిశారు. టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్యలను వారి గృహంలో టీడీపీ శ్రేణులు కలిశారు.


ఒంగోలులో కార్పొరేటర్లతో కలిసి వేడుకలు నిర్వహిస్తున్న జనార్దన్

ఒంగోలులో..

ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేనితో పాటు ఆయన తనయుడు ప్రణీత్‌రెడ్డి కూడా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్నారు. ఆయా సందర్భాలలో ఇద్దరిలో ఒకరైనా ఒంగోలులో ఉండటం ఇంతవరకు జరిగింది. తాజాగా ఆ పార్టీలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సోమవారం ఇద్దరు ఒంగోలులో లేకపోవటం చర్చనీయాంశమైంది. ఇటీవలే భారీగా జన్మదిన వేడుకలు జరుపుకున్నందున బాలినేని ఇక్కడ లేరని చెబుతున్నా తాజా రాజకీయ పరిస్థితులే వారు లేకపోవటానికి కారణంగా చెబుతున్నారు. మరోవైపు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పార్టీ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. పార్టీశ్రేణులతో పాటు అభిమానులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో ఆయనను కలిశారు. వైసీపీ ఒంగోలు ఎంపీ టికెట్ విషయంలో ఊహాగానాలు నెలకొన్నప్పటికీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆదివారం రాత్రి నుంచి పలు వేడుకల్లో పాల్గొన్నారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆయన కుమారుడు సుధీర్‌లు కూడా ఒంగోలులోని వారి నివాసంలో వచ్చిన అభిమానులను కలిశారు. దర్శి నుంచి ఎక్కువగా అభిమానులు వచ్చి కలిశారు.

గిద్దలూరు, వై పాలెంలో..

గిద్దలూరులో టీడీపీ నేతలు మినహా వైసీపీ వారెవరూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనకపోవటం గమనార్హం. ఎమ్మెల్యే రాంబాబు హైదరాబాద్ వెళ్లగా ఆ పార్టీ టికెట్ ఆశిస్తూ హడావుడి చేస్తున్న నాయకులు కూడా కనిపించలేదు. మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంటికి పెద్దసంఖ్యలో నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే రాంబాబుకు మద్దతుగా ఉన్న పలువురు కూడా వచ్చి అశోక్‌రెడ్డిని కలవటం కనిపించింది. ఉద్యోగులు పెద్దసంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వైపాలెంలో వైసీపీ నేతలు ఎవరూ వేడుకలు జరుపుకోలేదు. టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు పార్టీ కార్యాలయంలో ఉండగా పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో వచ్చి కలిశారు. రాజకీయాలకతీతంగా పలు సంఘాల వారు వైసీపీ అభిమానులుగా ఇప్పటివరకు ఉన్న పలువురు వచ్చి ఆయనను కలవటం విశేషం. వైసీపీ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్న అజితారావు సోమవారం ఉదయానికి వైపాలెం వచ్చి అందుబాటులో ఉండగా వైసీపీలోని ఒక వర్గానికి చెందిన కొందరు కలవటం కనిపించింది. మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి స్థానికంగా లేకపోగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని వైసీపీ శ్రేణులు కలిశారు. టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద ఈసారి భారీ హడావుడి కనిపించింది.


నచ్చజెబుతున్న మంత్రి సురేష్ గన్‌మెన్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రవికుమార్‌రెడ్డి వర్గీయులు

కనిగిరిలో డాక్టరు ఉగ్ర వినూత్నంగా...

కనిగిరిలో టీడీపీ నేత డాక్టరు ఉగ్రనరసింహారెడ్డి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చేవారు పూలదండలు, బొకేలు తేవద్దని ఆ డబ్బును అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరాళాలుగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పెద్దసంఖ్యలో ఆయన అభిమానులు అన్నా క్యాంటీన్‌కు భారీగా విరాళాలు ఇచ్చారు. పలుశాఖల ఉద్యోగులు, అధికారులు కూడా కలవటంతో పాటు వైసీపీ అభిమానులు కూడా పెద్దసంఖ్యలో వచ్చి డాక్టరు ఉగ్రకు మద్దతు తెలపటం నియోజకవర్గంలో చర్చగా మారింది. మరోవైపు ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించుకున్నారు. వైసీపీలో అసమ్మతివర్గంతో పాటు వారి అనుచరులు కూడా ఆవైపు రాలేదు. పోలీసు, రెవెన్యూ అధికారుల హడావుడి కనిపించింది.

అద్దంకి, పర్చూరులో..

అద్దంకి, పర్చూరు టీడీపీ ఎమ్మెల్యేలు రవికుమార్, సాంబశివరావులు ఈసారి కూడా స్థానికంగా వేడుకలకు దూరంగా ఉన్నారు. వైసీపీ అద్దంకి ఇన్‌చార్జి హనిమిరెడ్డి అద్దంకిలో, మాజీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య ఒంగోలులో వేడుకల్లో పాల్గొన్నారు. వైసీపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి హనిమిరెడ్డిని కొందరు ఒంగోలులో చైతన్యను మరికొందరు కలిశారు. తటస్థ నాయకులు ఇద్దరి వద్దకు పోయారు. పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ సోమవారం నియోజకవర్గానికి రాలేదు. పందిళ్లపల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన వారిని కలిశారు. పార్టీలోని అసమ్మతి నాయకులెవరూ కలవలేదు. చీరాలలో టీడీపీ ఇన్‌చార్జి కొండయ్యను గతంకన్నా భారీగా టీడీపీ శ్రేణులు, తటస్థవాదులు కలవటం విశేషం.


అన్న క్యాంటీన్‌కు విరాళాలు అందజేస్తున్న ఉగ్ర అభిమానులు


దర్శిలో కేక్ కట్ చేస్తున్న జనసేన నేత వెంకట్


గిద్దలూరులో అశోక్‌రెడ్డిని సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

అమృత్ భారత్ ట్రైన్‌కు ఘనస్వాగతం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 1 : కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ రైలుకు సోమవారం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో నాయకులు ఘనస్వాగతం పలికారు. బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి యోగయ్య యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి మోదీ దేశవ్యాప్తంగా ప్రయాణించే విధంగా అమృత్ భారత్ ట్రైన్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ ట్రైన్ డ్రైవర్లను సత్కరించారు.


అమృత్ భారత్ రైలుకు స్వాగతం పలుకుతున్న నేతలు



పోస్టాఫీసు వద్ద పోస్టు కార్డులతో సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సీఎం జగన్‌కు పోస్టు కార్డు ద్వారా నిరసన
- మంత్రిని సురేష్‌కు వినతిపత్రం అందజేత

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 1 :సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని సమగ్రశిక్ష జేఏసీ జిల్లా అధ్యక్షుడు హరిబాబు డిమాండ్ చేశారు. జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారమైన 13వరోజు కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలను చేపట్టారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేస్తూ జిల్లా హెడ్‌పోస్టాఫీసు వరకు ర్యాలీ నిర్వహించి అక్కడి పోస్టు బాక్సులో పోస్టు కార్డులను వేశారు. అక్కడి నుంచి సంతపేటలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మంత్రి సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. తరువాత ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహేష్, బాషా, సింగయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు

అంగన్‌వాడీలకు రూ.26 వేలు ఇవ్వాలి

కొండపి, జనవరి 1 : అంగన్‌వాడీలకు పనికి తగిన విధంగా 26 వేల రూపాయల వేతనం ప్రభుత్వం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కొండపిలో 21వ రోజుల నుంచి కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, పున్నమ్మ, విజయలక్ష్మి, ఆర్. విజయనిర్మల, సీఐటీయూ నాయకుడు గడ్డం వందనం పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు : అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి కోరారు. సోమవారం మద్దిపాడులో అంగన్‌వాడీల కార్యకర్తల ధర్నాలో ఆమె మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని సీఎం జగన్‌కు పోస్టుకార్డులు పంపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఒంగోలు (కల్చరల్), జనవరి 1: జిల్లావ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు పాఠశాలలు, స్వచ్ఛంద సేవాసంస్థల అధ్వర్యంలో సైతం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఒంగోలు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకోవటానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. పలువురు పోలీసు అధికారులు, న్యాయమూర్తులు స్వామివారిని దర్శించుకోగా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.ప్రకాష్ బాబు నేతృత్వంలో పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బీఆర్ ఒలింపియాడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో ప్రిన్సిపాల్ కె.దిలీప్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక సాయిబాబా మందిరం, శివాలయం, చర్చి ప్రాంతాలలోని యాచకులకు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, డ్రైఫూట్స్, నగదును పంపిణీ చేశారు. అలాగే స్థానిక అంజయ్యరోడ్‌లోని బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా బాషా, ఎండీ డాక్టర్ తాహరాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్.కె.ఆర్ బధిరుల పాఠశాలలో 300 మంది విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మద్దాలి మాధవ రావు, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీగిరిలో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



బాలినేనికి బోకే ఇస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్

రాజకీయ పార్టీల నాయకులు నివాసాల వద్ద,

ఒంగోలు(కలెక్టరేట్) : జిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. రాజకీయ పార్టీల నాయకులు నివాసాల వద్ద, ప్రభుత్వకార్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాలు, సంస్థల వద్ద ఈ వేడుకలు జరిగాయి. కేక్ కటింగ్‌లతో పాటు ఒకరిని ఒకరు కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

మాగుంట కార్యాలయంలో...

ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మాగుంట అభిమానులు తాతా ప్రసాద్, ఘనశ్యాం, బెల్లం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాగుంట శ్రీనివాసులురెడ్డి కట్ చేశారు. ఈసందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన మాగుంట అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాగుంటను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ మాదాశి వెంకయ్య, మేయర్ గంగాడ సుజాత, ఓడా ఛైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారితో పాటు మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు మాగుంటను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

- మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



డీఈవో సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

- కలెక్టర్ దినేష్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో అధికార యంత్రాంగంతో పాటు వివిధ రంగాల్లోని ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధుల కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు, డీఆర్వో ఆర్ శ్రీలత, కలెక్టరేట్ ఏవో చిరంజీవి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. జేసీ డాక్టర్ కే శ్రీనివాసులను ఆయన కార్యాలయంలో వివిధ హోదాల్లోని అధికారులతో పాటు జిల్లా అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..

ఒంగోలు(విద్య), జనవరి 1: జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి వీఎస్ సుబ్బారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బొకేలతో పాటుశాలువలతో సత్కరించారు.

ఏపీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ నాయకులు డీఈవో సుబ్బారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న మాగుంట

ఒంగోలు ఉప విద్యాధికారి రోజ్‌రాణి, ఏసీ శివకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘం అధ్యక్షుడు వై. వెంకట్రావు, కార్యదర్శి టీఎల్ కాంతారావు, జీఎస్ఆర్ సాయి, మంత్రి శ్రీనివాసరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రవి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఆపస్ టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్ దినేష్‌కుమార్, వాల్ క్యాలెండర్‌ను డీఈవో సుబ్బారావులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్‌శ్రావణ్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే మల్లికార్జునరావు, టి. దిలీప్ చక్రవర్తి, బీవీఎస్ ప్రసాద్, చంద్రశేఖర్, ఆంజనేయులు, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీపీవో జీవీ నారాయణరెడ్డికి డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీలు, మండల విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో కేక్ కట్ చేస్తున్న సంస్థ ఛైర్మన్ న్యామతుల్లా

ఎక్కడ చెత్త అక్కడే...

కార్మికుల సమ్మెతో గెలాక్సీపురం దుర్గంధమయం

చీమకుర్తి, జనవరి1: పారిశుధ్య కార్మికులు ఏడు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెతో గెలాక్సీపురంగా ప్రసిద్ధి గాంచిన చీమకుర్తి పట్టణం దుర్గంధభరితమంగా మారింది. మున్సిపల్ అధికారులు చెత్తను ఎత్తించటానికి ప్రయత్నించిన ప్రతిసారి సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకోవటంతో మున్సిపల్ అధికారులు చేతులెత్తే పరిస్థితి ఏర్పడింది. చెత్త బాగా ఎక్కువగావున్న ప్రాంతాల్లో చెత్తను కాల్చివేయటం లాంటి పనులను కూడా అధికారులు చేపట్టటం ఆందోళన కలిగిస్తోంది. పట్టణంలోని బస్టాండ్ సెంటర్,పాత పోలీస్‌స్టేషన్ వద్ద, రామనగర్, గరికమెట్ట, ఎంఎస్ఆర్ కళాశాల, శివాలయం రోడ్డు తదితర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి ప్రజలకు ఇబ్బందిగా మారింది. చీమకుర్తి మున్సిపాల్టీ పరిధిలో రోజుకు దాదాపు 18 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. దీనిని డంపింగ్ యార్డ్‌కి చేర్చటానికి 92 మంది కాంట్రాక్ట్ కార్మికులున్నారు.ప్రస్తుతం వీరందరూ సమ్మెలో పాల్గొన్నారు. కొవిడ్ సమయంలో ప్రత్యేకం పారిశుధ్య పనులు నిర్వహించటానికి మరో 25మంది కార్మికలను నియమించారు. ప్రస్తుతం వారు సమ్మెలో పాల్గొనటం లేదు. వీరి సహకారంతో మున్సిపల్ అధికారులు చెత్తను ఎత్తించటానికి వారం రోజులుగా విఫలయత్నం చేస్తున్నారు. సమస్య జటిలం కావటం,పట్టణంలో పారిశుధ్య సమస్య రోజు రోజుకు పెరుగుతుండటం,ఉన్నతాధికారులనుంచి వచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం ఎట్టి పరిస్థితుల్లో పట్టణంలో పేరుకుపోయిన చెత్తను ఎత్తించాలని తీర్మానించుకున్నట్లు సమాచారం.

ప్రైవేట్ ట్రాక్టర్ల ద్వారా , ప్రత్యేకంగా ఎక్కువ మంది పోలీసు ఫోర్స్ ఉపయోగించి చెత్తను లిఫ్ట్ చేయాలని భావిస్తున్న అధికారులు దానికికనుగుణంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది. అదే ఉక్కు సంకల్పంతో సమ్మెలో ఉన్న కార్మికులు అధికారుల ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వానికి తమ వాణిని గట్టిగా వినిపించాలని ఉన్నారు.

పెదకొత్తపల్లిలో శంకుచక్రాల ప్రతిష్ఠ

మద్దిపాడు, జనవరి 1: మండలంలోని పెదకొత్తపల్లి లో సోమవారం వేంకటేశ్వర స్వామి శంకు చక్రాల ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు దివి వెంకటశేషాచార్యులు అధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీసర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి, వైసీపీ నాయకుడు పోతినేని శ్రీనివాసరావు సొంత నిధులతో వేంకటేశ్వరస్వామి శంకు చక్రాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకి శైలజ, మాజీ ఎంపీటీసీ ఓగూరి నారాయణమ్మ, వార్డు మెంబర్ మాధవి, బొమ్మల చిరంజీవి, కాకి శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర్లు, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



శంకుచక్రాల ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రజలు

కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌ను వేగవంతం చేయాలి

ఒంగోలు(విద్య), జనవరి 1 : కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జేఏసీ నాయకులు కోరారు. సోమవారం ఇంటర్మీడియేట్ విద్యా మండలి పరీక్షల నియంత్రణాధికారి వీవీ సుబ్బారావు, డీఐఈవో శ్రీనివాసులు, ఆర్ఐవో సైమన్ విక్టరీలను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, వి. మాధవరావు, బీవీ కాశీరత్నం, హజరత్తయ్య, బి. వెంకట్రావు, వై. సుదర్శనరావు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు(విద్య) :ఏపీ టీచర్స్ గిల్డ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వీఎస్ సుబ్బారావు సోమవారం ఆవిష్కరించారు. అలాగే స్థానిక సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, డీఈవో వీఎస్ సుబ్బారావు కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



డైరీని ఆవిష్కరిస్తున్న రజకసంఘం నాయకులు

రజక విద్యాసేవాసంఘం డైరీ ఆవిష్కరణ

ఒంగోలు (రూరల్)జనవరి1: ఒంగోలు నగరం నాల్గోతరగతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సోమవారం రజక విద్యా సేవాసంఘం డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా రజక సంఘనాయకులు మాట్లాడుతూ రజక విద్యార్థులకు ప్రతిసంవత్సరం వివిధ రకాల సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో నాల్గోతరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రజక విద్యా సేవాసంఘం నాయకుడు అమర్తలూరి సుబ్బారావు, కొన్నె ప్రసాదరావు, రజక సంఘనాయకులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దామచర్ల జనార్దన్

టీడీపీ కార్యాలయంలో వేడుకలు

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల అభిమానుల మధ్య కేక్ కట్‌చేశారు. దీంతో నియోజకవర్గంతోపాటు, జిల్లాలోని వివిధ ప్రాంతాల పార్టీ శ్రేణులు పాల్గొని దామచర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది పార్టీకి మరింత మంచి రోజులు రాబోతున్నాయని, అందరు కలిసికట్టుగా పనిచేసి, పార్టీ గెలుపు కోసం పనిచేయాలని దామచర్ల పేర్కొన్నారు.



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టంగుటూరు మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, తెలుగు రైతు రాష్ట్ర నేత, పలువురు టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే స్వామికి శుభాకాంక్షల వెల్లువ

టంగుటూరు, జనవరి 1 : మండలంలోని తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి గృహం వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలోని టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే గృహానికి చేరుకున్నారు. ఉదయం నుంచే వీరంతా ఎమ్మెల్యేను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఆయన గృహానికి చేరుకొనే రెండు మార్గాలు కిక్కిరిశాయి. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత దంపతులు, మండల టీడీపీ అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ముఖ్యనాయకులు ఈదర ప్రభాకర్, రామా గోపి, బొజ్జా శ్రీను మొలకలపల్లి కోటేశ్వరరావు, కసుకుర్తి భాస్కర్, హరిబాబు, వేణు, దామచర్ల పిచ్చన్న ఉన్నారు.

సత్య కార్యాలయం వద్ద సందడి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి కనిపించింది. జాతీయ రహదారిలో ఐటీసీ ఎదురుగా సత్య కార్యాలయంలో ఈవేడుకలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సత్య కార్యాలయానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. సత్య ముందుగా వల్లూరు దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో రమేష్ దేవస్థానం వారి శేషవస్త్రాలు బహూకరించారు. టంగుటూరులో మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకల హడావుడి కనిపించింది. టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయంత్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు అందుబాటులో లేకపోవడంతో పలువురు టీడీపీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పోతుల నరసింహారావును కలసి శుభాకాంక్షలు చెప్పారు.

స్వామి, సత్యలకు శుభాకాంక్షలు

కొండపి : ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తూర్పునాయుడు పాలెంలోని స్వామి ఇంటివద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు స్వామికి పూలమాలలు వేసి, బొకేలు స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. అదేవిధంగా ఐటీసీ ఎదురు దామచర్ల కుటుంబానికి చెందిన కంపెనీ వద్ద సత్య, పూర్ణచంద్రరావులను నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాలు కప్పి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.



బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో నూతనసంవత్సర వేడుకల్లో టీడీపీ నాయకులు

నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలి

సంతనూతలపాడు, జనవరి 1: నూతన సంవత్సరంలో దేశంలోను, రాష్ట్రంలోను అందరికి మంచి జరగాలని, కష్టాల సుడుల నుంచి సంతోషమనే మెట్లపైకి ఎదగాలని టీడీపీ రాష్ట్ర సెక్రటరీ అడకాస్వాములు అన్నారు. ఒంగోలు మంగమూరురోడ్డులోని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జ్ బీఎన్.విజయ్‌కుమార్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీఎన్.విజయ్‌కుమార్‌గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, చీమకుర్తి పట్టణ నాయకులు ఎడ్లపల్లి రాంబ్రహ్మం, ఏ.సుమతి, ఆర్.అంకారావు, పి.ఎస్.స్వామిచౌదరి, డి.రమేష్, పి.శ్రీను, సాహని, ఎస్.మాధవి, యలమంద తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు టీడీపీ కార్యాలయంలో

మద్దిపాడు, జనవరి 1: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండవ గోపినాథ్, చింతల శ్రీనివాసరావు, రావి నరసింహారావు, ముల్లూరి మురళి, పాటిబండ్ల అజయ్, రెబ్బవరపు ప్రభాకర్, మండవ శివానందరావు, మండవ గోవిందరాజులు, శుద్దపల్లి అనిల్, కడియాల రఘుబాబు, వేల్పుల నాగరాజు, బాపట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్

పీడీసీసీ బ్యాంకులో నూతన సంవత్సర వేడుకలు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 1: పీడీసీసీ బ్యాంకు కేంద్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి కట్ చేశారు. బ్యాంకు ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులు ఛైర్మన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సీఈవో ఈ కోటిరెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు నూర్ అహ్మద్, బి. జయరామిరెడ్డి, ఎం. బాలగురవయ్య, బ్యాంకు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వైసీపీలో ఎవరి దారి వారిదే!

» అద్దంకిలో హనిమిరెడ్డి, ఒంగోలులో కృష్ణచైతన్య నూతన సంవత్సర వేడుకలు
» అయోమయంలో కార్యకర్తలు
» తుఫాను ప్రభావంతో రైతులు నష్టపోయారని ఎమ్మెల్యే రవికుమార్ వేడుకలకు దూరం


ఒంగోలులో కృష్ణచైతన్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నేతలు

అద్దంకి. జనవరి 1: నూతన సంత్సర వేడుకల్లోనూ వైసీపీ వర్గీయులు ఎవరి దారి వారిదేగా అన్నట్టుగా నడిచారు. టీడీపీ వర్గీయులు మాత్రం నూతన సంవత్సర వేడుకలకు అట్టహాసం లేకుండా జరుపుకొన్నారు. ఇటీవల తుఫాన్ తాకిడికి పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో టీడీపీ క్యాడర్‌కు నూతన సంవత్సర వేడుకలు భారం కాకూడదు అన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే రవికుమార్ దూరంగా ఉన్నట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా జన్మదిన వేడుకలు, నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలని టీడీపీ క్యాడర్ భావించినప్పటికి తుఫాన్ రూపంలో వచ్చిన విపత్తుతో ఈ ఏడాది కూడా వేడుకలకు దూరంగా ఉండాలని రవికుమార్ సూచించినట్లు తెలుస్తుంది.

వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఇటీవల నియమితులైన పానెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలకు భారీ ఏర్పాట్లుచేస్తున్నట్లు ముందస్తుగానే పెద్దఎత్తున ప్రచారం చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. హనిమిరెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని సింగరకొండ రోడ్డులో కొత్తగా వైసీపీ కార్యాలయం నిర్మాణంచేసి సోమవారం ప్రారంభించారు. అక్కడే నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోట శ్రీని వాసకుమార్ తదితరుల ఆధ్వర్యంలో భారీ గజ మాలతో సత్కరించారు. నూతన సంవత్సర వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుం చి కార్యకర్తలు తరలి వచ్చేలా ప్రత్యేక వాహనాలను సైతం ఏర్పాటుచేసినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో క్యాడర్ నుంచి స్పందన రాకపోవ టం చర్చనీయాంశంగా మారింది.


వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాకాని రాధాకృష్ణమూర్తి, తదితరులు

ఒంగోలులో కృష్ణచైతన్య ఆధ్వర్యంలో..

ఇటీవలవరకు వైసీపీ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఒంగోలులో జరిగాయి. అద్దంకి పట్టణంతోపాటు మండలాల్లోని పలుగ్రామాల నేతలు స్వచ్ఛందంగా తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీల అధ్యక్షులు చింతల పేరయ్య, యర్రం శ్రీనివాసరెడ్డి, రావి శ్రీధర్, జ్యోతి హనుమంతరావు, పీడీసీసీ బ్యాంకు మాజీ డెరెక్టర్ సందిరెడ్డి రమేష్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి పీడీసీసీ బ్యాంకు మాజీ డెరెక్టర్ సందిరెడ్డి రమేష్ మిత్ర మండలి ఆధర్యంలో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న సందిరెడ్డి రమేష్ ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటుచేసి పట్టణంలోని వైసీపీ నాయకులతో పాటు పలువురు టీడీపీ నేతలను కూడా ఆహ్వానించటం చర్చనీయాంశంగా మారింది.

అయోమయంలో కార్యకర్తలు

ఒకవైపు హనిమిరెడ్డి, మరోవైపు కృష్ణచైతన్య మధ్యలో సందిరెడ్డి రమేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఎవరికి వారే నూతన సంవత్సర వేడకలు నిర్వహించటం వైసీపీ క్యాడర్‌ను ఒకింత అయోమయానికి గురిచేసింది. పలువురు నేతలు, కార్యకర్తలు మాత్రం ఎందుకు వచ్చిన తంటాలే అనుకుంటూ అన్నిచోట్లకు హాజరుకావటం విశేషం.


గుంటూరు బాలికలకు బహుమతి అందిస్తున్న దృశ్యం

ముగిసిన షూటింగ్‌బాల్ పోటీలు

సంతనూతలపాడు, జనవరి :1 మండలంలోని పేర్నమిట్ట జడ్పీహైస్కూల్‌లో రెండురోజుల పాటు జరిగిన 42వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ బాలుర, బాలికల షూటింగ్ బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. పోటీల్లో గుంటూరుకు చెందిన బాలికలు మొదటి స్థానంలో నిలవగా వైజాగ్‌కు చెందిన బాలికలు రెండవ స్థానంలో, అనకాపల్లికి చెందిన బాలికలు మూడవస్థానంలో నిలిచారు. బాపట్లకు చెందిన బాలురు మొదటిస్థానంలో నిలవగా, విజయనగరంకు చెందిన బాలురు రెండవ స్థానం, వైజాగ్‌కు చెందిన బాలురు మూడవస్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్.మస్తానమ్మ, హెచ్‌ఎం పార్వతిశాంతి, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రత్నకుమార్, ప్రెసిడెంట్ నారాయణరావు, కృష్ణసాయిస్కూల్ కరస్పాండెంట్ జాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడే టీడీపీ అత్యవసర సమావేశం

టంగుటూరు, జనవరి 1 : మండల తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశం మంగళవారం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ పార్టీస్థానిక కార్యాలయంలో సాయంత్రం 4గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు సమావేశానికి విధిగా హాజరుకావాలని కోరారు.

వీఆర్ఏ మృతి

జరుగుమల్లి (కొండపి), జనవరి 1 : మండలంలోని దావగూడూరు వీఆర్ఏ కోలా ఆంజనేయులు అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించాడు. వీఆర్ఏ ఆంజనేయులు మృతదేహాన్ని తహసీల్దార్ ఉషారాణి సోమవారం ఉదయం సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కింద 15వేల రూపాయలను తహసీల్దార్ ఆంజనేయులు భార్య మాలతికి అందజేశారు. కుటుంబ సభ్యులను తహసీల్దార్ పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎం. రమణయ్య, ఏఎస్‌వో సుబ్రహ్మణ్యం, వీఆర్ఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు.


నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శిద్దా కుటుంబసభ్యులను భారీ పూలమాలలతో సన్మానిస్తున్న అభిమానులు

నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి సురేష్‌కు అసమ్మతి సెగ

క్యాంపు కార్యాలయం నుంచి వెళ్ళిపోయిన రవిరెడ్డి వర్గం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 1: మంత్రి ఆదిమూలపు సురేష్‌కు నూ తన సంవత్సర వేడుకల్లో కొండపి నియోజకవర్గ నేతల నుంచి అసమ్మతి సెగ తగిలింది. స్థానిక సంతపేటలోని మం త్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం న్యూఇయర్ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుభాకాంక్షలు చెప్పేందుకు భారీగా జనం తరలివచ్చారు. పార్టీ సింగరాయకొండ మండలాధ్యక్షుడు రవిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అయితే మంత్రికి శుభాకాంక్షలు చెప్పేందుకు వేదిక మీదకు వెళ్తుండగా కొద్దిసేపు ఆగాలని సిబ్బంది సూచించడంతో రవిరెడ్డి వర్గం అక్కడే వేచి ఉంది. ఇదేసమయంలో వైసీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి తన వర్గంతో మంత్రిని కలిసేందుకు వచ్చారు. వెంటనే అశోక్‌రెడ్డి వర్గం మంత్రిని కలిసి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. ఇంకొకవైపు ఆ సమయంలో మంత్రి సురేష్‌కు ఫోన్ రావడంతో పక్కకు పోవడంతో రవిరెడ్డి వర్గం తమకు ప్రాధాన్యత లేనప్పుడు ఇక్కడ ఎందుకంటూ తన అనుచరులతో బయటకు వెళ్లిపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన మంత్రి గన్‌మెన్లు, పీఏ రవిరెడి వర్గానికి సర్దిచెప్పేందుకు ప్రయత్నం చేశారు. ఈ సమయంలో తాము వేదికపైకి వెళ్లకుండా నిలిపివేసి, తమ ప్రత్యర్థి వర్గం వచ్చిన వెంటనే వేదిక మీదకు ఆహ్వానించడం ఏమిటని రవిరెడ్డి వర్గం మండిపడింది. రవిరెడ్డి వర్గం మంత్రి సురేష్ వైఖరికి నిరసగా క్యాంపు కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. కాగా మంత్రి సురేష్‌కు పలుశాఖల అధికారులు, వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు.

శిద్దా నివాసంలో ఘనంగా వేడుకలు

ఒంగోలు (కల్చరల్),జనవరి 1: రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆయన అభిమానులు, పలువురు వైసీపీ నాయకులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం ఆయన సతీమణి లక్ష్మీపద్మావతి, కుమారుడు, టీటీడీ పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకట రెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, డీటీసీ కృష్ణవేణి, సరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏ.వి.రమణా రెడ్డి, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ పాలక వర్గం, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమల అధినేతలు, వివిధ వాణిజ్య, వర్తక సంఘాల ప్రతినిధులు రాఘవరావు కుటుంబ సభ్యులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జ్యోతి గ్రానైట్స్ సీఈవో శివరామ్, సిబ్బంది శిద్దా రాఘవరావు, సుధీర్‌కుమార్ దంపతులను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం శ్రీశైలం, వల్లూరు దేవస్థానాలకు చెందిన అర్చకులు వేద ఆశీర్వచనాన్ని అందజేశారు.

మరబోట్ల నుంచి మత్స్యకారులను కాపాడతా

త్వరలో ఏపీ, తమిళనాడు అధికారులతో సమావేశం
మత్స్యకారులకు అండగా కేంద్రప్రభుత్వం
కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా


పల్లెపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పర్షోత్తమ్ రూపాలా

కొత్తపట్నం (ఒంగోలు నగరం), జనవరి1: 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మత్స్యకారులకు తమిళనాడు మరబోట్ల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తానని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖామాత్యులు పర్షోత్తమ్ రూపాలా అన్నారు. సోమవారం రాత్రి ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం పల్లెపాలెంలో జరిగిన సాగర పరిక్రమ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులు పలు సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమిళనాడుకు చెందిన వారు మరబోట్లతో తీరం వెంటే వేట సాగిస్తూ తమకు నష్టం చేస్తున్నారని, తమపై దాడులకు దిగుతున్నారని, వలలు తెంచి వేస్తూ నష్టపరుస్తున్నారని తెలిపారు. దీనిపై మంత్రి పర్షోత్తమ్ రూపాలా స్పందించారు. ఈ విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. త్వరలో పరిష్కారం చూపుతామన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై ప్రస్తుతం ఇస్తున్న యూనిట్‌లో ఉన్న బోటు, వలలు, ఇంజన్‌లను యూనిట్‌గా కాకుండా విడివిడిగా కూడా సబ్సిడీపై అందిస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డు రైతులకే కాకుండా మత్స్యకారులకు కూడా అమలు చేస్తున్నామన్నారు. ఆక్వా రైతులు పండిస్తున్న రొయ్యలకు గిట్టుబాటు ధర, రొయ్యల చెరువులకు వ్యాధులు వ్యాపించకుండా నాణ్యమైన సీడ్‌ను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. కేంద్రమంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతు ప్రసాదు, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


బయటపడ్డ శిలాశాసనాలు

రేనాటి చోళుల శాసనాల గుర్తింపు

ఎర్రగొండపాలెం, జనవరి 1 : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గోళ్లవీడపి గ్రామంలో అత్యంత ప్రాచీన శాసనాలను అధికారులు గుర్తించారు. 7వ శతాబ్దం నాటి తొలి తెలుగు లిపిగా భావిస్తున్నారు. గ్రామంలోని వణుకూరి సుబ్రహ్మణ్యం పొలంలో అవి మట్టిలో కప్పబడి ఉంది. ఇటీవల వ్యవసాయ పనులు చేస్తుండగా వెలుగుచూశాయి. ఈ విషయాన్ని చారిత్రక పరిశోధకుడు తురిమెళ్ల శ్రీనివాస ప్రసాద్‌కు తెలియజేయడంతో ఆయన దానిని పరిశీలించి మైసూరులోని ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నంరెడ్డికి పంపించారు. ఈ లిపిని విశ్లేషించిన అక్కడి అధికారులు వివరాలు తెలియజేశారు. శాసనాలు రేనాటి చోళరాజు ముంగియువరాజు(682- 706) కుమారుడైన కొక్కిలి అనే రాజు లిఖించినట్లు గుర్తించారు. కొక్కిలి రాజు కుబ్జవిష్ణువర్ధనుడి వంశంలో ఏడవ తరానికి చెందినవాడు. ఈయన ముంగియువరాజు రెండవ భార్య కుమారుడు. పల్లవ రాజుల సాయంతో వేంగి సింహాసనాన్ని అధిష్ఠించారు. ఆరు నెలల పాటు పరిపాలించాడని శాసనంలో ఉంది. కోటిపురలో ఉన్నటు వంటి కుళాభట్టా అనువారికి చోళరాజు కొక్కిలి ఆరు పుట్ల భూమిని దానం చేసినట్లు ఈ శాసనాలలో లిఖించారు. ఈ రాజు త్రిపురాంతకం నుంచి శ్రీశైల యాత్ర చేస్తూ గోళ్లవీడపిలో దద్దనాల అనే శివాలయం వద్ద విడిది చేసినట్లు ఇక్కడ లభించిన శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి ధ్రువీకరించారు.

ఈ శాసనాల ద్వారా రేనాటి చోళుల ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ శాసనాలపై చెక్కిన అక్షరాలు తొలి తెలుగు శాసనాన్ని పోలి ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతం అత్యంత చారిత్రక ప్రాభవం కలిగి ఉందని తెలుస్తోంది. ఈ పరిశీలనలో మణిమేల శివశంకర్, సర్వేయరు ఎం.శ్రీనివాసచారి, ఎన్.పెద్దన్న, ఎం సూర్యనారాయణ, కైండిన్య పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడొద్దు!

» ప్రభుత్వం మెడలు వంచి అంగన్‌వాడీల హక్కులు సాధిస్తాం
» ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి


బల్లికురవలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

బల్లికురవ, జనవరి 1: మొండిగా వ్యవరిస్తున్న వైసీపీ ప్రభుత్వ మెడలు వంచి అంగన్‌వాడీల హక్కులు సాధిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి పేర్కొన్నారు. బల్లికుర వలో గత 21 రోజుల నుంచి త మ సమస్యలపై సమ్మె చేస్తున్న కార్యకర్తలకు ఆమె సోమవారం సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సమ్మె చేస్తున్న కార్యకర్తల ను ప్రభుత్వం బెదిరిస్తుందని, ఎ వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కలకు ముందు అబద్ధపు హామీ లు ఇచ్చి మోసం చేసిందన్నారు. మాటకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేవుని దయ అంటారని, అదే దేవుడి దయతో జీతా లను వెంటనే పెంపుదల చేసి లక్ష మంది అంగన్ వాడీ కార్యకర్తల కుటుంబాలను కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇదే మొండి వైఖరితో ముందుకు వెళితే ఓటు అనే ఆయుధంతో ఈ రాక్షస ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకటో తేది తర్వాత సమ్మె విరమించాలని, లేకుంటే విధు ల నుంచి తప్పిస్తామని ప్రభుత్వం చెబుతుందని అన్నారు. అలాంటి చర్యలు చేపడితే ఈ ప్రభు త్వం మనుగడ కూడా కష్టమవుతుందని చెప్పారు. ఒక నాడు తమిళనాడులో కూడా ఇదే పద్ధతిలో ప్రభు త్వం మొండిగా వ్యవహరించి అధికారాన్ని పోగొ ట్టుకుందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, జి.శారద, నాగమణి, సునంద, నిర్మల, శ్రీల లిత, భారతి, సరస్వతి, సత్యవతి, శివపావని, శ్రీదే వి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అణచాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండమే!

అద్దంకిటౌన్ : పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచాలని చూస్తే రా ష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కా ర్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యా లయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన ధర్నా శిబి రాన్ని రమాదేవి, సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు మం దా జోసెఫ్ ఎలు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మి క సంఘాలతో పాటు కేంద్రాల పరిధిలోని ప్రజల మద్దతు కూడగట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు.

పంగులూరు: సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలు సోమవారం పంగులూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం కొనసాగించారు. చిన్నారులచే మ్యూజికల్ చైర్ నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్య క్రమంలో పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సంతమాగులూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు సో మవారం నూతన సంవత్సర వేడుకలు ధర్నా శిబి రంలో నిర్వహించారు. సోమవారం జరగిన ధర్నా లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, సీ హెచ్ గంగయ్య, తంగిరాల వెంకటేశ్వర్లు, ఆర్.వీరయ్య తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

సమస్యలు పట్టించుకోరా..

మార్టూరు : అంగ న్‌వాడీలు జగన్ ఫ్లెక్సీ సాక్షిగా కోలాటం ప్రదర్శిస్తూ తమ స మ్మెను కొనసాగించారు. సోమ వారం మండల కాంప్లెక్స్ సమీ పంలో సర్వీస్ రోడ్డు పక్కన జగ న్ ఫ్లెక్సీ వద్ద అంగన్‌వాడీలు కోలాటం ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. రోడ్డుపై కూర్చొని తమ సమ స్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. జన సేన పార్టీ నాయకుడు ఎం.కిషోర్ సంఘీభావం తెలిపారు. సీఐటీయూ నాయకులు కందిమళ్ల రామకో టేశ్వరరావు, బత్తుల హనుమంతరావు, ఎనికపాటి రాంబాబు తదితరులు సంఘీభావం ప్రకటిం చారు.

గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు..

చినగంజాం : తాము గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైనే ప్రశ్నిస్తున్నా మని అంగన్‌వాడీలు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తమ డిమాండ్ల సాధన కో సం చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 21వ రో జు కొనసాగింది. ప్రభుత్వం తమ న్యాయమైన డి మాండ్లు పరిష్కరించే వరకు సంకల్పం వీడం, స మ్మె వదలం అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు నినదించారు. అంగన్‌వాడీలు కోలాటం వేస్తూ నిరసన తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

పిట్టువారిపాలెం(చీరాలటౌన్), జనవరి 1: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చీరాల మండలం పిట్టువారిపాలెం శివారులో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బుర్ల వెంకట సుబ్బారావు(38)కు భార్య అంబిక, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో ఆయన పొలంకు ట్రాక్టర్‌తో వెళ్లాడు. రాత్రి 11.30 గంటల సమయంలో ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందుకున్న ఈపూరుపాలెం ఎస్సై జనార్దన్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుం బసభ్యులకు అప్పగించారు.





వై.పాలెంలో ఎరిక్షన్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు, గిద్దలూరులో ముత్తుములకు, సాయిబాబుకు కార్యకర్తల అభినందన, మార్కాపురంలో కందులను సన్మానిస్తున్న నాయకులు

- అర్ధరాత్రి నుంచే సందడి చేసిన యువత
- నేతల ఇళ్ల వద్ద కార్యకర్తల బార్లు
- అధికారులకు ఉద్యోగుల శుభాకాంక్షలు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

గిద్దలూరు, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సీతారామ కళ్యాణ మండపంలో నేహ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. అర్ధరాత్రి 12గంటలకు ఒకే పర్యాయం 150 మంది దంపతులు కేక్‌లను కట్ చేసి రికార్డు సృష్టించారు. టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంటి వద్ద కార్యకర్తల జోష్ కనిపించింది. అర్ధరాత్రి 12 గంటలకు, ఉదయం 8గంటల నుండే నాయకులు, కార్యకర్తలు, అశోక్‌రెడ్డి ఇంటికి క్యూ కట్టారు. శాలువలు కప్పి దండలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ, జనసేన ఇన్‌చార్జిలైన అశోక్‌రెడ్డి, సాయిబాబులకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పన, అభిషేక్‌రెడ్డిలకు వారి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు హైదరాబాద్‌లో ఉండడంతో ఫోన్‌లో కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కడప లక్ష్మీ, మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్‌చైర్మన్ ఆర్.డి.రామకృష్ణ పలువురు రాజకీయ నాయకులు ఇళ్లవద్ద అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రాచర్ల : మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలోని అనుమలవీడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శనగ నాగయ్య, వేమిరెడ్డి శివరామిరెడ్డి, వేమిరెడ్డి రమణారెడ్డి, సూరా మధుసూదన్‌రెడ్డి, సూరా స్వామిరంగారెడ్డి ఒంగోలుకు వెళ్లి ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు కె.యోగానంద్ ఆధ్వర్యంలో కళ్యాణ్‌రెడ్డి, కాశిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాయబ్‌రసూల్, జీవన్‌రెడ్డి, తాహర్‌భాషా, సనావుల్లాఖాన్, గుడిమెట్ట సర్పంచ్ కాశిరెడ్డి, యడవల్లి సర్పంచ్ భవనం పేరమ్మ, కార్యకర్తలు గిద్దలూరు వెళ్లి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనరెడ్డిని కలిసి పాలకవీడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు పిడతల భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, పిడతల రవికుమార్‌రెడ్డి, సూరా స్వామి రంగారెడ్డి, సూరా మధు, శ్రీనివాసరెడ్డి, పలువురు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు పగడాల శ్రీరంగానికి సూరా పాండురంగారెడ్డి, బిజ్జం రామ్మోహన్‌రెడ్డి, మార్తోటి మురళి, పగడాల దేవి, దుగ్గా రంగస్వామిరెడ్డి, వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉలాపు శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 50 మంది జన సైనికులు గిద్దలూరులోని పార్టీ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకం : నూతన సంవత్సర వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం, పోలీసుల స్టేషను ఇతర కార్యాలయాల వద్ద ఆయా అధికారులకు సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నేతలకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నెస్పీ కాలనీలోని వెంకటేశ్వరస్వామి, త్రిపురాంతకేశ్వర స్వామి, బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

పెద్ద దోర్నాల : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రధానంగా యువత అర్ధరాత్రి నుంచే బాణాసంచా పేల్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పలుచోట్ల కేకులు కట్ చేశారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. క్రైస్తవులు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని టీడీపీ నాయకులు ఎర్రగొండపాలెంలో గూడూరి ఎరిక్షన్‌బాబును కలిసి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వైసీపీ నాయకులు మార్కాపురం వెళ్లి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రగొండపాలెం : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా, నియోజకవర్గంలోని గ్రామాల నుంచి తరలి వచ్చిన టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎరిక్షన్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ కార్యాలయంలో ఎరిక్షన్ బాబు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు దుశ్శాలువాలు, గజమాలలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎరిక్షన్‌బాబు మాట్లాడారు. నియోజకవర్గంలో కూడా రాజకీయ మార్పు మొదలైందన్నారు. మరో వంద రోజుల్లో రాష్ట్రంలో అసెంబ్లి ఎన్నికలు జరుగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎర్రగొండపాలెంలో ఇదే ఉత్సాహంతో టీడీపీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి టీడీపీ కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాదు, మేకలవలరాజు, యేర్వ మల్లికార్జునరెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి, కాకర్ల కోటయ్య, మోటకట్ల శ్రీనివాసరెడ్డి, టీడీపీ ముఖ్యనాయకులు పాలడుగువెంకటకోటయ్య, రైతు అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోట మహేష్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు కొత్త భాస్కర్, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, చేదూరి లక్ష్మయ్య, కొదమల జిన్నా, చేదూరి గంగయ్య, చేదూరి కిశోర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రగొండపాలెం : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సీనియర్ టీడీపీ నాయకులు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర నివాసం వద్ద సోమవారం టీడీపీ కార్యకర్తలు, అభిమానులతో కోలాహలం నెలకొంది. నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన అభిమానులు డాక్టరు రవీంద్రకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రగొండపాలెం ప్రాంతంలో డాక్టరు మన్నె రవీంద్ర ప్రముఖ వైద్యులుగా గుర్తింపు ఉండడంతో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకు అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురం పట్టణంలో 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సవాలతో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక జవహర్ నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సురేష్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, డీఎస్పీ వీరరాఘవరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు, అధికారులను ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పట్టణమంతా సందడి చేశారు.






మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నేతలు, వై.పాలెంలో మన్నే రవీంద్రను సన్మానిస్తున్న టీడీపీ నేతలు, మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాపర్ల నేతలు, నూతన సంవత్సర వేడుకల్లో చిన్నారులు

అవీ..ఇవీ..

నరవలో వికసిత సంకల్ప యాత్ర



గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గిద్దలూరు, జనవరి 1 : మండలంలోని నరవ గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ముందుగా గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు సర్పంచ్ బండి శ్రీనివాసులు, ఎంపీడీవో హేమలత, బీజేపీ నాయకులు ముప్పూరి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.

సచివాలయాల్లో సమయపాలన పాటించాలి



సచివాలయం తనిఖీ చేస్తున్న కమిషనర్ రవీంద్ర

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 1: సచివాలయాలలో సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర పేర్కొన్నారు. కోనేటి వీధిలోని 1వ నంబరు సచివాలయాన్ని సోమవారం ఆయన తనిఖీలు చేశారు. ఆరోగ్య సురక్ష, వలంటీర్ సర్వే నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఈకేవైసీ అక్నాలజిమెంట్‌లను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ప్రజలు సచివాలయాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సేవలను అందించాలన్నారు. మేనేజర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి ఆలయంలో చోరీ



పరిశీలిస్తున్న క్లూస్ టీం

కొమరోలు, జనవరి 1: స్థానిక శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుఝామున హుండీ చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు గుడి మండపం గేటు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై సాంబశివయ్య ఒంగోలులోని క్లూస్ టీంను రప్పించారు. వారు కొమరోలుకు వచ్చి దేవాలయంలోని పరిసరాలను, బీరువా, తలుపు వద్దనున్న వేలిముద్రలను సేకరించారు. ఇటీవల ఏర్పాటు చేసిన హుండీలో రూ.2 వేల నుంచి రూ.3వేల వరకు నగదు ఉండే అవకాశం ఉంది.

ఓటు నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు

కొమరోలు, జనవరి 1: మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో నేడు రేపు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు నమోదు, ఓటులో మార్పు, చేర్పుల కోసం ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తహసీల్దార్ జి.రమాదేవి తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటు నమోదుచేసుకోవడం, ఓటు కార్డులో తప్పులను సవరించుకోడం, ఫోటోలను మార్చుకోవడం, ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి ఓటును మార్చుకోవడం వంటి వాటికి స్థానిక పోలింగ్ బూత్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోనికి చేరిక

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఆ పార్టీ నేత స్వాములు



స్వాములు సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ కార్యకర్తలు

కంభం, జనవరి 1 : గిద్దలూరు, కంభం మండలాలకు చెందిన పది మంది వైసీపీ కార్యకర్తలు సోమవారం సాయంత్రం రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమంచి స్వాములు మాట్లాడుతూ... 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పడడం ఖాయమన్నారు. చీరాల నుంచి కాకుండా గిద్దలూరు నియోజకవర్గం నుంచే పోటీకి సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన గ్రామ, మండలస్థాయి నాయకులు 40 మంది వరకు తమకు ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లు, తమ అభ్యర్థిత్వం కోసం ఎదురు చూస్తున్నట్లు, వారు బేషరుతుగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పవన్‌కళ్యాణ్ తనకు మాట ఇచ్చారని, ప్రతిపాదన అధిష్టానంలో కూడా ఉందన్నారు. కార్యక్రమంలో రాచర్ల మండల అధ్యక్షులు పుట్టా బాలకృష్ణ, నూరె ప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మేరీమాత పండుగ



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహిళలు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 1: స్థానిక ఆర్సీఎం చర్చిలో మేరీ మాత పండుగ ఘనంగా నిర్వహించారు. దేవుని కుమారుడైన ఏసుక్రీస్తుకు మేరి మాత తల్లికావడంతో క్రైస్తవులు ప్రపంచ మానవాళీ ఆమెను తల్లిగా కొనియాడతారని చర్చి ఫాదర్ జాన్ అన్నారు. అనంతరం దివ్య సత్ప్రసాద ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 1: తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. జీవో నెం.7 అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, ఇమాంసా, హరి తదితరులు పాల్గొన్నారు.

రేనాటి చోళుల శాసనాల గుర్తింపు




బయటపడ్డ శిలాశాసనాలు

ఎర్రగొండపాలెం, జనవరి 1 : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గోళ్లవీడపి గ్రామంలో అత్యంత ప్రాచీన శాసనాలను అధికారులు గుర్తించారు. 7వ శతాబ్దం నాటి తొలి తెలుగు లిపిగా భావిస్తున్నారు. గ్రామంలోని వణుకూరి సుబ్రహ్మణ్యం పొలంలో అవి మట్టిలో కప్పబడి ఉంది. ఇటీవల వ్యవసాయ పనులు చేస్తుండగా వెలుగుచూశాయి. ఈ విషయాన్ని చారిత్రక పరిశోధకుడు తురిమెళ్ల శ్రీనివాస ప్రసాద్‌కు తెలియజేయడంతో ఆయన దానిని పరిశీలించి మైసూరులోని ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నంరెడ్డికి పంపించారు. ఈ లిపిని విశ్లేషించిన అక్కడి అధికారులు వివరాలు తెలియజేశారు. శాసనాలు రేనాటి చోళరాజు ముంగియువరాజు(682- 706) కుమారుడైన కొక్కిలి అనే రాజు లిఖించినట్లు గుర్తించారు. కొక్కిలి రాజు కుబ్జవిష్ణువర్ధనుడి వంశంలో ఏడవ తరానికి చెందినవాడు. ఈయన ముంగియువరాజు రెండవ భార్య కుమారుడు. పల్లవ రాజుల సాయంతో వేంగి సింహాసనాన్ని అధిష్ఠించారు. ఆరు నెలల పాటు పరిపాలించాడని శాసనంలో ఉంది. కోటిపురలో ఉన్నటు వంటి కుళాభట్టా అనువారికి చోళరాజు కొక్కిలి ఆరు పుట్ల భూమిని దానం చేసినట్లు ఈ శాసనాలలో లిఖించారు. ఈ రాజు త్రిపురాంతకం నుంచి శ్రీశైల యాత్ర చేస్తూ గోళ్లవీడపిలో దద్దనాల అనే శివాలయం వద్ద విడిది చేసినట్లు ఇక్కడ లభించిన శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి ధ్రువీకరించారు. ఈ శాసనాల ద్వారా రేనాటి చోళుల ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ శాసనాలపై చెక్కిన అక్షరాలు తొలి తెలుగు శాసనాన్ని పోలి ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతం అత్యంత చారిత్రక ప్రాభవం కలిగి ఉందని తెలుస్తోంది. ఈ పరిశీలనలో మణిమేల శివశంకర్, సర్వేయరు ఎం.శ్రీనివాసచారి, ఎస్‌పెద్దన్న, ఎం సూర్యనారాయణ, కౌండిన్య పాల్గొన్నారు.

బెలూన్లు ఎగురవేసి అంగన్‌వాడీల నిరసన



బెలూన్లుఎగురవేస్తున్న కార్యకర్తలు

గిద్దలూరు, జనవరి 1 : డిమాండ్ల పరిష్కారం కోసం మూడు వారాలుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు నూతన సంవత్సరం రోజు కూడా తమ ఆందోళన వీడలేదు. సచివాలయం ఎదుట బెలూన్లు ఎగురవేసి వాటిని పగలగొట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. రోడ్డుపైన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపు ధోరణికి దిగకుండా సమస్యను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు విజయలక్ష్మి, కొండమ్మ, సోమ్లీబాయి, మున్నా, సీఐటీయూ నాయకులు ఆవులయ్య, నరసింహులు పాల్గొని ప్రసంగించారు.

మార్కాపురం వన్‌టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు దీక్షా శిబిరంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : జీతాలు పెంచాలని 21రోజులుగా సమ్మెచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం ఎర్రగొండపాలెంలో ధర్నా శిబిరం వద్ద సాంస్కృతిక నృత్యం చేస్తూ ఆటపాటలతో నిరసన తెలిపారు. పండుగలు, నూతన సంవత్సర వేడుకలు ధర్నా శిబిరం వద్దనే జరుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీలకు తెలంగాణా కంటే 1000 రూపాయలు అధనంగా జీతాలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చారని21 రోజులుగ ధర్నాలు,నిరసనలు చేస్తుంటే ముఖ్యమంత్రి స్పందించక పోవడం దారుణమని అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీల సత్తా చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్& హెల్పర్స్ యూనియన్ నాయకులు జి.మల్లేశ్వరి, పి సుబాషిణి, నాగరాజకుమారి, రామసుబ్బమ్మ, అరుణ,సునీత, తలపాటి సుబ్బమ్మ, సుజాత, విజయలక్ష్మి, రూత్‌మేరి, రామకుమారి, తిరుపాలమ్మ, మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- డాక్టర్ ఉగ్రకు వెల్లువెత్తిన అభిమానం
- కిటకిటలాడిన అమరావతి గ్రౌండ్స్

కనిగిరి, జనవరి 1: కనిగిరిలో అమరావతి గ్రౌండ్స్‌లో డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సేవా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తూ డాక్టర్ ఉగ్ర ప్రజలకు మరింత చేరువ కావడంతో విశేష ప్రజాదరణను ఆయన సొంతం చేసుకున్నారని నూతన సంవత్సర వేడుకలు రుజువు చేశాయి. వృద్ధులు, మహిళలు ఉగ్రను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. అధికార పార్టీకి చెందిన వారు కూడా శుభాకాంక్షలు చెప్పడం విశేషం. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ఉగ్రకు శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో రావడంతో అమరావతి గ్రౌండ్ కిటకిటలాడింది. అందరినీ ఉగ్ర ఆప్యాయంగా పలుకరించి ఫొటోలు దిగారు. అంగన్‌వాడీ, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు ఉగ్రను కలిశారు. జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పూలదండలు, బొకేలు, మిఠాయిలకు బదులు అన్న క్యాంటీన్‌కు విరాళంగా ఇవ్వాలని ఉగ్ర అభిమానులను కోరారు. దీంతో ప్రతి ఒక్కరూ అన్న కాంటీన్‌కు విరాళాలందించారు. అంగన్‌వాడీలు, ఉద్యోగులు ఉగ్రకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉగ్ర జనం మధ్యకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భోజన వసతిని ఏర్పాటు చేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో తెలుగు మహిళలు వేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్ మనోహరరావు, నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, బుల్లాబాలబాబు, బాలు ఓబులరెడ్డి, సిద్దాటపు వెంకటరెడ్డి, గంగివరపు నాగిరెడ్డి, మాలపాటి చిన ఓబులురెడ్డి, వడ్డెంపూడి శ్రీనివాసులురెడ్డి, రమణయ్య, జంషీర్, సిద్దాంతి బారాయిమాం, గుడిపాటి ఖాదర్, అహ్మద్, షరీఫ్, రోషన్ సందాని, తెలుగుమహిళలు కరణం అరుణ, షేక్ వాజిదాబేగం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు

పామూరు : టీడీపీ, జనసేన మండల పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, జనసేన జిల్లా కార్యదర్శి వై.రహీముల్లా, కలిసి న్యూ ఇయర్ ప్రత్యేక కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. నూతన సంవత్సరంలో టీడీపీ, జనసేన, శ్రేణులందరూ కలసికట్టు ఉండి ఉగ్రను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, అభిమానులు నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, సయ్యద్ అమీర్‌బాబు, ఆర్ఆర్ రఫి, జి చిన చెంచయ్య, షేక్ ఖాజారహంతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, ఎం.హుసేన్‌రావుయాదవ్, పాలపర్తి వెంకటేశ్వర్లు, రమణయ్య, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి వెంకట్‌చౌదరి, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్‌బాషా, జీ శ్రీనివాసులు, పులి నాయభ, పువ్వాడి రామారావు, ఎన్.సాంబయ్య చినహజరత్, మోషే, కౌలూరి రహంతుల్లా, రమేష్, కావేరి రసూల్, నరసింహారావు, మాలకొండయ్య, నాగమల్లి, రాము, జనసేన పార్టీ మండల కార్యదర్శి దరిశి ఏడుకొండలు, మహిళా నాయకులు రమణమ్మ, రమాదేవి, షేక్ రహిమున్ని, సుబ్బమ్మ, షేక్ నూర్‌బీ, ఈశ్వరమ్మ, నాగమణి పాల్గొన్నారు.

బీఎన్ఆర్ కార్యాలయంలో

సింగిల్ విండో మాజీ ఛైర్మన్ బోయిళ్ల నారాయణరెడ్డి (బీఎన్ఆర్) కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. సింగిల్ విండో ఛైర్మన్‌లు భైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, పారిశ్రామిక వేత్త సిద్ధమూర్తి నారాయణరెడ్డి, వివేక విద్యా సంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డికి అభిమానులు శాలువలుకప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో రియల్టర్లు వరికూటి చిరంజీవి, ముబీనామౌలాలి, తోట రవికుమార్, కొండా నరసింహులు, మద్దిశెట్టి వెంకటస్వామి, చెన్నయ్య, హనుమంతరావు ఉన్నారు.

పీసీపల్లి : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు సోమవారం కనిగిరి తరలివెళ్లారు. టీడీపీ నాయకులతో పాటు జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బండారు రాజు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య, వెంగళాయపల్లి సర్పంచ్ కరణం తిరుపతయ్య, గుడేవారిపాలెం సర్పంచ్ కనపర్తి శాంసన్, గోళ్ల సతీష్‌కుమార్, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి తదితరులు ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


ఉగ్రకు మొక్కలను అందచేసి శుభాకాంక్షలు చెప్తున్న అంగన్‌వాడీలు


మాజీ ఎమ్మెల్యే పాపారావు, పిచ్చయ్యను సన్మానిస్తున్న అభిమానులు

ప్రజాప్రతినిధులు, నాయకులకు శుభాకాంక్షలు

దర్శి, జనవరి 1 : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి నందిని అభిమానుల సమక్షంలో కేకు కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు బొకేలతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. దర్శిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ ఛైర్మన్ పిచ్చయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు బొకేలు, పండ్లు అందించి అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గరికపాటి వెంకట్ కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు వెంకట్‌ను కలిసి బొకేలు అందించి అభినందనలు తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కొంతమంది ఒంగోలు వెళ్లి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తదితరులను కలిసి అభినందనలు తెలిపారు.

కబడ్డీ పోటీలకు రూ.లక్ష విరాళం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా దర్శి పట్టణంలో ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గరికపాటి వెంకట్ రూ.లక్ష విరాళం ప్రకటించారు. మూరోజులు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గరికపాటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భోజన వసతిని కల్పిస్తున్నారు.

వెంకట్‌కు టీడీపీ నేతల శుభాకాంక్షలు

దొనకొండ : జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ నాయకుడు గరికపాటి వెంకట్‌కు టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం ఏఎంసీ మాజీ డైరెక్టర్ తాండ్ర వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కామేపల్లి చెంచయ్య, ఫణిదపు వీరాంజనేయులు, వల్లపునేని ఆదినారాయణ, వైకె చౌదరి, పురుషోత్తం సత్యానందం, ఫణిదపు అనంతరాములు, బోయపాటి సుబ్బయ్య కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్ మాట్లాడుతూ వైసీపీ అరాచకాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా అందరం సమన్వయంతో పని చేద్దామని పిలుపునిచ్చారు. దర్శిలో జరిగే జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను విజయవంతం చేయాలని గరికపాటి వెంకట్ కోరారు. గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, టీడీపీ దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లును కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపి ఎస్సై సైదుబాబును కలుసుకొని అభినందించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎస్సై సైదుబాబులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ముండ్లమూరు : నూతన సంవత్సరాన్ని టీడీపీ, వైసీపీ నాయకులు, అభిమానులు నేతల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు ఒంగోలు వెళ్లి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌ను, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సుంకర రాఘవరెడ్డి ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డికి మండల వైస్ ఎంపీపీ బంకా నాగిరెడ్డి, వైసీపీ మాజీ కన్వీనర్ అంజయ్య, సర్పంచ్ జమ్ముల గురవయ్య, చెంచయ్య, అబ్బన అంజిరెడ్డి, కొండారెడ్డి, వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే సోదరుడు శ్రీధర్‌ను మండల వైసీపీ కన్వీనర్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, గోపనబోయిన పిలిప్, ఒగులూరి శ్రీహర్ష ఉన్నారు. జనసేన నేత గరికపాటి వెంకట్‌ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన, టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కురిచేడు : మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు కార్యాలయాలలో వేడుకలు నిర్వహించారు. దేవాలయాలలో అర్ధరాత్రి వరకు పూజలు నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎక్కడా అసాంఘిక ఘటనలు జరగకుండా ఎస్ఐ దేవకుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. జనసేన కార్యకర్తలు దర్శి వెళ్లి గరికపాటి వెంకట్‌ను కలిశారు. వైసీపీ కార్యకర్తలు బూచేపల్లిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తాళ్లూరు : అన్నిగ్రామాలందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రివరకు మేలుకుని కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని బూచేపల్లి వర్గీయులు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం దర్శి వెళ్లి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కోట రామిరెడ్డి, జి.మోషే, మండల వైసీపీ అధ్యక్షుడు తూము వెంకటసుబ్బారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, వైసీపీ నేతలు పులి ప్రసాద్‌రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, ఐవీ సుబ్బారెడ్డి, తూము పెద్దిరెడ్డి, చిమటసుబ్బారావు, సోము అనిల్‌రెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, కుమ్మిత శ్రీనివాసరెడ్డి,జక్కుల రామకృష్ణ, కోట వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో కే యుగకీర్తి, సూపరింటెండెంట్ వజ్జా శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ శ్రేణులు శనివారం ఒంగోలులోని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, దర్శి ఎమ్మెల్యే సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ ఇళ్లకు గజమాలతో సత్కరించి నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలువెళ్లిన వారిలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీఐ.వెంకటేశ్వరరెడ్డి, దర్శి మున్సిపల్ కౌన్సిలర్ వీసీ రెడ్డి,పోశం శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నూ కసాని బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల, హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్‌ను టీడీపీ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు సుబ్బయ్య, మానం రమేష్‌బాబు, బీసీ సెల్ నేత పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, ఆదినారాయణరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.


కేకు కట్ చేస్తున్న జడ్పీ ఛైర్ పర్సన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి..బూచేపల్లిని సన్మానిస్తున్న తాళ్లూరు నేతలు.. దర్శిలో కేక్ కట్ చేస్తున్న జనసేన నేత వెంకట్.. పామూరులో బొల్లాకు కేక్ తినిపిస్తున్న పువ్వాడి.. సింగిల్ విండో ఛైర్మన్‌లను సన్మానిస్తున్న అభిమానులు


నిర్లక్ష్యం నీడలో ఎత్తిపోతల పథకం

మూలనపడిన ఎత్తిపోతల పథకం

- తుప్పుపట్టిపోతున్న సామగ్రి
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతులు

దర్శి, జనవరి 1 : వందలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం అధికారుల నిర్లక్ష్యం వలన ఏళ్ల తరబడి మూలన పడింది. బిగించిన మోటార్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తుప్పుపట్టి పోతున్నా పట్టించుకున్న వారే లేరు.


తుప్పు పట్టిన ట్రాన్స్‌ఫార్మర్

మండలంలోని తూర్పువెంకటాపురం పెద్దవాగుపై 2000లో ఎత్తిపోతల పథకం నిర్మించారు. కొద్దిరోజులు పొలాలకు నీరు అందించిన అనంతరం పైపులైన్లు లెవల్స్ ప్రకారం లేకపోవడంతో అవి దెబ్బతిన్నాయి. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. మళ్లీ కొద్దిరోజులు నీరందించే ప్రయత్నం చేసినప్పటికీ విఫలమైంది. పూర్తి స్థాయిలో పైపులైన్లను లెవల్స్ ప్రకారం వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఖర్చు అధికమవుతుందనే ఉద్దేశంతో అధికారులు చాలకాలం పట్టిచుకోలేదు. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో పాటు నిధుల కొరత వలన మర్మతులకు నోచుకోలేదు. దీంతో ఏకంగా ఎత్తిపోతల పథకం మూలనపడింది. చుట్టుపక్కన సు మారు 200 ఎకరాలకు నీరు అందించేందుకు ఏర్పాటైన ఈ పథకం మూలన పడడంతో రైతులకు తీరని అన్యాయం జరిగింది. ఇప్పటికైనా పథకాన్ని పునరుద్ధరించి సాగునీటిని అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఉగ్ర విజయాన్ని కాంక్షిస్తూ ఆత్మీయ విందు


న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న పోకా

పామూరు, జనవరి 1 : మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడుబాబు ఆధ్వర్యంలో ఉగ్ర విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రాత్రి గ్రామస్థులకు ఆత్మీయ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, టీడీపీ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి చెంచురామయ్యతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నాయుడుబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో డాక్టర్ ఉగ్రను ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పామూరు, జనవరి 1 : ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన యూనియన్ నాయకులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడుకొండలను నాయకులు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, భైరెడ్డి వెంగళరెడ్డి, గద్దె సుధాకర్‌రావు, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, వై.రామచంద్రారెడ్డి, డీ నాగయ్య, హరినాథరెడ్డి, ఎస్.లక్ష్మీరెడ్డి, గంధం మల్లికార్జున, రవీంద్ర, గద్దె రవీంద్ర బాబు, కారంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్యకర్తలు

కొత్త సంవత్సరంలోనూ ఆందోళనే

దర్శి, జనవరి 1 : డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 21వ రోజు కొనసాగింది. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద కార్యకర్తలు ధర్నా చేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. యూనియన్ నాయకులు తిరుపతమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలకులు సమస్యలను పరిష్కరించకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటరమణ, నాగమణి, సుజాత, విశ్వవాణి, ప్రసన్న, చైతన్య భారతి, బాలమ్మ, రాజ్యలక్ష్మి సీఐటీయూ నాయకులు రంగారావు, సందు వెంకటేశ్వరరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చులకనభావన తగదు

కనిగిరి : అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్‌ల పట్ల ప్రభుత్వానికి చులకన భావం తగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరావు అన్నారు. ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట జరిగిన 20వ రోజు అంగన్వాడీల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు వేతనాల పెంపుతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని సీఎం మాటిచ్చి తప్పారన్నారు. అంగన్వాడీల సమస్యలు పట్టని వైసీపీ కి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమస్యలను పరిష్కరించేవరకు పోరాటం ఆగదన్నా రు. అనంతరం అంగన్‌వాడీలు ఆటలాడుతూ తమ నిరసనను తెలియచేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వర్కర్‌లు, హెల్పర్‌లు పాల్గొన్నారు.


ఆటలాడుతూ నిరసన తెలుపుతున్న వర్కర్లు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వేడుకలు

కనిగిరి, జనవరి 1: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అశేషంగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎమ్మెల్యే భోజన వసతి ఏర్పాట్లు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గఫార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్

కనిగిరి అభివృద్ధి, ప్రజాసేవే నా లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర
- అన్న క్యాంటీన్‌కు రూ.2.31లక్షలు అందించిన అభిమానులు

కనిగిరి, జనవరి 1 : కనిగిరి అభివృద్ధి, ప్రజాసేవే తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో డాక్టర్ ఉగ్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు. న్యూ ఇయర్ వేడుకల్లో పూల బొకేలు, దండలు, శాలువాలు వద్దని అన్న క్యాంటీన్‌కు ఇతోధికంగా విరాళాలివ్వాలన్న డాక్టర్ ఉగ్ర పిలుపు మేరకు అన్న క్యాంటీన్ నిర్వహణకు ఎంతో మంది విరాళాలు అందించి అభిమానం చాటుకున్నారు. ఉగ్ర మాట్లాడుతూ వేడుకలు, ఉత్సవాలకు నగదు ఖర్చు చేసేకన్నా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడమే సంకల్పమన్నారు. తనపై అభిమానం ఉన్న వాళ్లు ఎన్నికోట్లు ఇచ్చినా, పేద వారికి అన్నం పెట్టడంలో సహకారంలో అందించడంలో ఉన్న సంతోషం చెప్పలేనిదన్నారు. తనపై అభిమానంతో వచ్చే వారిని తాను కోరేది ఒక్కటే అన్నారు. తోటి వారిని ఆదరించండి, ఆపదలో ఉంటే సహకారం అందించండి, ఆకలితో ఉన్నవాళ్లకు ఆహారం అందించండి ఇదే తన కోరిక అన్నారు. నూతన సంవత్సర వేడుక పేరుతో ఖర్చు చేసే నగదు పేదవారి ఆకలి తీర్చేందుకు వెచ్చిస్తే మీకు దేవుడు మేలు చేస్తాడన్నారు. ప్రజాసేవ కోసం తన జీవితం వెచ్చిస్తానన్నారు. అదే సమయంలో కనిగిరి అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే అన్ని రంగాల్లో కనిగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. నిమ్జ్ ఏర్పాటుకు, ఇంటింటికి తాగునీరు కుళాయి ఏర్పాటు, ట్రిపుల్ ఐటీ, రైల్వేమార్గం ఏర్పాటు, వెలిగొండ జలాలు తీసుకు వచ్చి తీరుతానన్నారు. ఈ ఏడాది కనిగిరి ప్రాంత ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు ఎంతో సంతోషంగా ఉండాలని కోరారు. 5న కనిగిరిలో జరిగే చంద్రబాబు శంఖారావం సభకు అశేషంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కనిగిరి ప్రాంతం అభివృద్ధికి అవసరమయ్యే నిర్ణయాలపై చంద్రబాబుకు విన్నవించేందుకు ఈ శంఖారావం చక్కని వేదిక కానుందన్నారు. కనిగిరి ప్రాంతంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి కూడా సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ ఉగ్ర కోరారు.


విరాళాన్ని వేస్తున్న బాలుడు

అన్న క్యాంటీన్‌కు విరాళం

టీడీపి ఇంచార్జి డాక్టర్ ఉగ్ర పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ బొకేలు, పూలదండలు, శాలువాలు తీసుకు రాకుండా వాటికి అయ్యే ఖర్చును వారి శక్తి కొలది అన్న కాంటీన్‌కు న్యూ ఇయర్ వేడుకల్లో విరాళం అందించారు. విరాళాలు అందించిన వారిలో రాజకీయ ప్రముఖులు, వృద్దులు, చిన్నారులు, మహిళలు ఇతోధికంగా విరాళాలు అందించగా 2లక్షల 31వేల 523రూపాయలు వచ్చాయి. వాటిని అన్న కాంటీన్ నిర్వహణకు వినియోగించనున్నట్లు డాక్టర్ ఉగ్ర తెలిపారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కంబల్ గంధ మహోత్సవం

పామూరు, జనవరి 1 : పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ హజరత్ సయ్యద్ కరిముల్లాషా కాదిరి ఉరఫ్ కాలేషా పీర్ దర్గా 58 వ కంబల్ గంధ మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. స్వామి వారి గంధాన్ని ఫకీర్ల జరబ్‌లలో మేళ తాళాలతో సౌరంగ్ బాజాలతో ముజావర్లతో ఊరేగించారు. గంధాన్ని తెల్లవారుజామున దర్గావద్దకు చేర్చి భక్తులకు పంపిణీ చేశారు. పొదిలికి చెందిన బిస్మిల్లా ఇంజనీరింగ్ వర్క్ జిలాని, బషీర్ ఉన్నీసా దంపతుల కుమారులు దర్గాకు పూల డెకరేషన్, తాజ్ షామియానా, సప్లయర్ ఖాదర్ బాషా లైటింగ్, కొత్తపల్లి లక్ష్మీనరసింహ సెంట్రింగ్ వారితో ప్రసాదం అందజేశారు. భక్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటలకు మిలాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో హిందుముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమాలు దర్గా ముతవల్లి ముజావర్ పొదిలి గౌస్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.


గోపాపురం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

ట్రాక్టర్ అదుపు తప్పి రైతు మృతి

ముండ్లమూరు, జనవరి 1 : మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధి బసవాపురం గ్రామానికి చెందిన కొట్నాల వీరయ్య (48) అనే రైతు సోమవారం మధ్యాహ్నం ట్రాక్టర్‌పై పొలం వెళ్తూ అదుపు తప్పి చెరువులో పడి అక్కడి కక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గొల్లపాటి వెంకటేశ్వర్లుకు చెందిన ట్రాక్టర్‌ను తన పొలంలో నూగు పంట వేసేందుకు తీసుకు వెళ్తుండగా గ్రామంలోని చెరువు కట్ట మీదుగా పొలం వెళ్తుండగా చిల్ల చెట్లను తప్పించ బోయి వెంకటేశ్వర్లు అదుపు చేయలేక చెరువులో ట్రాక్టర్‌ను బోల్తా కొట్టించాడు. డ్రైవర్ పక్కనే కూర్చున్న వీరయ్య చెరువులో ట్రాక్టర్ కింద పడిపోయాడు. దూరం నుంచి పక్క పొలాలు రైతులు చూసి పరిగెత్తుకొని వచ్చి ట్రాక్టర్ కింద పడ్డ వీరయ్య, వెంకటేశ్వర్లు, తీసే ప్రయత్నం చేశారు. అప్పటికే వీరయ్య మృతి చెందాడు. వీరయ్యకు భార్య లచ్చమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరు పేద కుటుంబానికి చెందిన వీరయ్య మృతి చెందడంతో ఆ కుటుంబం అంతా శోక సంద్రంలో మునిగిపోయారు. లచ్చమ్మ ఫిర్యాదు మేరకే ఎస్ఐ యూ వెంకట కృష్ణయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు ఇటీవల నెల రోజుల క్రితమే ట్రాక్టర్‌ను గ్రామంలోని వేరే వ్యక్తి వద్ద కొనుగోలు చేశారు.


వీరయ్య మృతదేహం

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5 మంగళవారం 2 జనవరి 2024



- వారోత్సవాల పేరుతో తొలిరోజు మొండిచేయి
- మూడు జిల్లాల్లో వెయ్యిమందికే పంపిణీ
- పెంపుపై ఆర్భాటాలు.. వంచన వారోత్సవాలు
- మూడువేల పింఛను ముచ్చటగా మూడు నెలలే
- నాలుక మడతేసి.. నాలుగేళ్లు వాయిదా వేసిన సీఎం
- ఐదేళ్లుగా వాయిదాలతో నయవంచన చేసిన సర్కార్



ఆలస్యం అయితే.. అంతే

- వందేభారత్‌కు రీ షెడ్యూలు తిప్పలు
- ప్రాథమిక నిర్వహణకు 6 గంటల సమయమే కారణం

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే ప్రీమియం రైళ్లలో ఒకటిగా రైల్వే శాఖ చూపుతోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఏదైనా కారణంతో ఒకసారి రీషెడ్యూల్ చేశారంటే ఇక ఆ వారం అంతా అదే పరిస్థితి. ఈ రైలు సర్వీసు ఉండని మంగళవారం వరకు నిత్యం రీ షెడ్యూల్ చేసుకొంటూ పోవాల్సిందే. దీని వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. దక్షిణ మధ్య రైల్వేకి ఎలాంటి స్పేర్ వందేభారత్ రేక్ (అదనపు రైలు) లేకపోవడం కూడా మైనస్‌గా మారింది. ఇదే పరిస్థితి కొనసాగితే ముస్ముందు వందేభారత్ రైలు ప్రయాణీకుల ఆదరణ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. కనీసం ఒక స్పేర్ రేక్ అయినా జోన్‌కి కేటాయిస్తే ఇలాంటి సమస్య వచ్చినప్పుడు దానిని పట్టాలెక్కించి అధిగమించొచ్చు.

మూడు రోజుల క్రితం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఛైర్‌కార్ బోగీ స్ప్రింగ్ విరిగింది. దాని స్థానంలో కొత్తది అమర్చేసరికి బాగా ఆలస్యం కావడంతో శనివారం ఆరు గంటల ఆలస్యంగా రీషెడ్యూల్ చేశారు. సికింద్రాబాద్ - తిరుపతి - సికింద్రాబాద్ వందేభారత్ రైలుకు నిత్యం రాత్రి 11.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకొన్న తర్వాత 6 గంటల పాటు ప్రాథమిక నిర్వహణ చేస్తారు. అనంతరం మరుసటి రోజు ఉదయం 6.15కి సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్‌గా నడుపుతారు. ఏ కారణం చేతనైనా ఈ రైలు సికింద్రాబాద్‌కి వెళ్లడం ఆలస్యమైతే మరుసటి రోజు రైలుపై ఆ ప్రభావం అలానే కొనసాగుతుంది. ఆదివారం కూడా ఈరైలుని నాలుగు గంటల పాటు రీషెడ్యూల్ చేశారు. ఉదయం 10.15కి బయలుదేరి సాయంత్రం 6.15కి తిరుపతి చేరుకొన్నది. అక్కడ షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 3.15కి బయలు దేరాల్సిన తిరుపతి - సికింద్రాబాద్ వందేభారత్‌ని 3.50 గంటల పాటు రీషెడ్యూల్ చేశారు. దీని వలన ఈ రైలు సికింద్రాబాద్‌కి ఆదివారం అర్ధరాత్రి దాటాక 3.30 గంటల సమయంలో చేరుకొనే అవకాశం ఉన్నది. సోమవారం కూడా 2 గంటల పాటు రీ షెడ్యూల్ చేసి నడిపారు. గాడి తప్పిన సమయపాలన తిరిగి పట్టాలెక్కాలంటే మంగళవారం కోసం ఎదురు చూడాల్సిందే. ఇందుకు కారణం ఆ రోజు సర్వీసు ఉండదు కాబట్టి. అప్పటివరకు ప్రయాణీకులు ఇబ్బంది పడాల్సిందే. గతంలో ఒకసారి ఇలాంటి సమస్యే తలెత్తింది. అయితే అప్పుడు సోమవారం రోజున సమస్య రావడంతో మంగళవారం సర్వీసులేక పోవడం వలన అంతగా దాని తీవ్రత కనిపించ లేదు. ఇప్పుడు శనివారం సమస్య తలెత్తడం వలన సమస్య తీవ్రత స్పష్టంగా కనిపిస్తున్నది. అదే బుధవారం సమస్య వచ్చి ఉంటే ఆ వారం అంతా ప్రయాణీకులు ఇబ్బంది పడేవారు. దీనికి ప్రత్యామ్నాయంగా స్పేర్ రేక్‌ని తెప్పించు కోలేకపోతే భవిష్యత్తులో వందేభారత్ అంటే ప్రయాణీకులు ఆసక్తి చూపరు. అంతే కాకుండా రీషెడ్యూలింగ్ వలన ఇతర రెగ్యులర్ రైళ్ల సమయపాలన కూడా దెబ్బతింటోన్నది.

పెంచిన పింఛను.. ఏదీ?



పింఛను పెంపుదల వరమా? శాపమా? అన్నట్లు గా తయారయింది పరిస్థితి. 2019 ఎన్నికల ప్రచారంలో హోరెత్తిన 3వేల పింఛను కోసం నాలుగేళ్ల 8 నెలలుగా ఎదురు చూస్తున్న లబ్ది దారులకు మాత్రం తొలిరోజు మొండి చేయే మిగిలింది. హామీపై నాలుక మడతేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం దశలవారీ పెంపుపేరిట వాయిదాల మంత్రం పఠించడంతో పండుటా కులు, వితంతువులు, ఒంటరి మహి ళలు, దివ్యాంగులకు నాలుగున్నరేళ్ల నిరీక్షణ తప్పలేదు. పోనీలే జనవరి నుంచి పెంచిన పింఛను అందుతుంది కదా అనుకున్నవారికి తొలిరోజు ఆ కల కలగానే మిగిలింది. ఆర్భాటపు ప్రచారం కోసం ప్రభుత్వం చేపట్టిన వారోత్సవాలు వారిని మరోమారు వంచించాయి. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వెయ్యి మందికి కూడా పింఛను అందలేదు.

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): 'తాను అధికారంలోకి వస్తే పింఛను 3వేలు చేస్తానని, క్రమంగా పెంచుకుంటూ పోతానని 2019 ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హోరెత్తించారు. దీంతో పింఛనుదారులు, వారి కుటుంబ సభ్యులు గంపగుత్తగా ముఖ్యమంత్రికి ఓట్లేశారు. దీంతో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అయిన వెంటనే పింఛను ఫైలుపై సంతకం చేసిన ఆయన తొలి దశగా 2వేల పింఛన్‌ను రూ. 250 పెంచి మొత్తం 2,250 ఇస్తానని కుండబద్దలు కొట్టారు. దీంతో లబ్ధిదారులు అవాక్కయ్యారు. అది కూడా వెంటనే ఇవ్వకుండా తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పుట్టినరోజు నుంచి అని చెప్పి 2019 జూలై 8న రూ. 250 పెంచి రూ. 2,250 చేశారు. ఆ తరువాత రెండున్నరేళ్లకుగానీ మరో రూ. 250 పెరగలేదు. 2022 జనవరి 1న మరో 250 రూపాయలు పెంచారు. హామీని గనుక యథాతథంగా అమలు చేసి ఉంటే 2020 జూలై నాటికి పింఛను రూ. 2,500కు, 2021 జూలై నాటికి రూ. 2,750కి, 2022 జూలై నాటికి రూ. 3 వేలకు పెరిగి ఉండేది. కానీ ప్రభుత్వం 2022 జనవరిలో రూ. 250, 2023 జనవరిలో రూ. 250 చొప్పున పెంచి చివరిగా 2024 జనవరిన మరో 250 పెంచి 3వేలు చేశారు. అలాకాకుండా హామీని యథాతథంగా అమలు చేసి ఉంటే 2022 జూలై నాటికే పింఛను మొత్తం రూ. 3వేలకు చేరేది. ఇప్పటికి ఏడాదిన్నర కాలంగా లబ్ధిదారులు 3వేల పింఛన్‌ను తీసుకుంటూ ఉండేవారు. కానీ ప్రభుత్వం చివరి మూడు నెలలు రూ. 3వేలు పింఛను ఇచ్చి తాము ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు నానా హడావుడి చేస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 2019 నుంచి 3వేలు పింఛను ఇవ్వని కారణంగా ఒక్కో లబ్ధిదారుడు 56 నెలల్లో లక్ష రూపాయల మేర నష్టపోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని కప్పిపెట్టేందుకు ప్రభుత్వం పింఛను పెంపు వారోత్సవాల పేరుతో కొత్త నాటకానికి తెరతీసింది. కానీ లబ్ధిదారులు తామెంత నష్టపోయారో స్పష్టంగా గ్రహించారు. ఇవి పెంచిన వారోత్సవాలు కాదని.. వంచన వారోత్సవాలని పెదవి విరుస్తున్నారు.

● వారోత్సవాలతో అసలుకే మోసం

ఒకటో తేదీ తెల్లవారకముందే పింఛన్లు ఇస్తున్నాం, తొలిరోజే 90 శాతం మందికి పింఛను ఇస్తున్నాం అని చెబుతున్న ప్రభుత్వం పెంచిన రూ.3వేల పింఛన్‌ను మాత్రం లబ్ధిదారులకు ఇవ్వలేదు. పింఛను వారోత్సవాల పేరుతో తలపెట్టిన కార్యక్రమం కారణంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల మూడు జిల్లాల్లో వున్న 7లక్షల 86వేల మందికిగానూ తొలిరోజు వెయ్యి మందికి కూడా పింఛను దక్కలేదు. పింఛను వారోత్సవాల పేరుతో స్థానిక ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైసీపీ ముఖ్య నేతల నేతృత్వంలో వారోత్సవాలు జరిపి, వారి చేతుల మీదుగా పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ఫలితంగా తొలిరోజు జిల్లాలో ఎవరికీ పింఛన్లు అందలేదు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల చేతిలో డబ్బులు వున్నా అవి లబ్ధిదారులకు మాత్రం చేరలేదు. ఈ వారోత్సవాలు ఎప్పుడు ముగుస్తాయో, ఎప్పుడు తమకు పింఛను వస్తుందో తెలియక లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. జనవరి ఒకటో తేదీ సాయంత్రానికి గుంటూరుజిల్లాలో 2లక్షల 63వేల మందికిగానూ 798 మందికి, బాపట్ల జిల్లాలో 2లక్షల 38వేల మందికిగానూ 276 మందికి, పల్నాడు జిల్లాలో 2లక్షల 85వేల మందికిగానూ 75 మందికి మాత్రమే పింఛన్లు అందాయి.



రేపల్లెలో ముగ్గు వేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, ఏఐటీయూసీ నాయకులు



చుండూరు శిబిరంలో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించకుంటే.. గుణపాఠం చెబుతాం

3న కలెక్టరేట్‌ల ముట్టడి

రేపల్లె, జనవరి 2 : తమ సమస్యలు పరిష్కరిం చకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతా మని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ అన్నారు. సోమవారానికి అంగన్‌వాడీల సమ్మె 21వరోజుకు చేరింది. ఈసందర్భంగా రేపల్లెలో దీక్ష శిబిరాల వద్ద ఆమె మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కాకుండా రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు సర్వశిక్షా అభియాన్ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. నూత న సంవత్సరంలో కూడా రోడ్డెక్కిన అంగన్‌వాడీలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు లు దగ్గర పడ్డాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 3వ తేదీ అన్ని జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు తమ జీవితాల్లో కొత్త వెలుగుల్లో నింపాలని నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు జరుపుకుంటుంటే ఆం ధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కారం కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని సీపీఐ నాయకుడు గొట్టుముక్కల బాలాజీ అన్నారు. సోమవారం తాలూకా కార్యాలయంలో శిబిరం వద్ద ఆయన మాట్లాడు తూ ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సంకల్ప యాత్రలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాటతప్పారన్నారు. 21రోజులుగా వివిద రూపాల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్ని కల్లో జగన్ ప్రభుత్వాన్ని మహిళా లోకం ఇంటికి పంపించేందుకు సిద్ధమైందన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడి తీరుతామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జగనన్న హామీలు అమలు చేయాలని కోరుతూ పలు రంగులతో ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కృష్ణకుమారి, సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మణిలాల్, నాగమణి, ధర్మరాజు,రమేష్,నాగలక్ష్మీ, విజయలక్ష్మీ, పుష్పలత, నవీన, శ్రీలక్ష్మీ, అరుణ, దుర్గా, ఏఐటి యూసీ నాయకుడు పి.నాగాంజనేయులు పాల్గొన్నారు.

22 వరకు.. గడువు పెంపు

- ఓటరు జాబితా సవరణ క్లెయిమ్‌ల పరిష్కార తేదీ పొడిగింపు
- ఈ నెల 12వరకు అవకాశం ఇచ్చిన ఈసీఐ
- టెక్నికల్ సమస్యతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై కసరత్తు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 2,000కు పైనే

బాపట్ల, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితా సవరణలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి గడువు తొలుత డిసెంబరు 26 వరకు ఈసీ నిర్ణయించింది. జనవరి 5న తుది ప్రచురణగా మొదట ఇచ్చిన మార్గదర్శకాలలో పేర్కొంది. కానీ తాజాగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం వివిధ క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి గడువును ఈ నెల12 గా నిర్ణయించడంతో పాటు జనవరి 22న తుది జాబితా విడుదల చేస్తామంటూ మార్గదర్శకాలను సవరించింది. దీంతో టెక్నికల్ అంశాలతో పరిష్కరించడానికి వీలుపడని దరఖాస్తులపై యంత్రాంగం దృష్టి సారించింది. ఈసీ సమయం ఇవ్వడంతో వాటి ని కూడా పరిష్కరించి వందశాతం పూర్తి చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా టెక్నికల్ అంశాలతో అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు దాదాపు 2,000 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క బాపట్ల జిల్లాలోనే 500కు పైవరకు ఉండగా వాటన్నింటిని పరిష్కరించే దిశగా యంత్రాంగం అడుగులేస్తోంది. పీటముడి పడిన దరఖాస్తుల్లో ఎక్కువ శాతం సిమిలర్ ఎంట్రీ ఓట్లే ఉన్నట్లు తెలుస్తోంది. వాటన్నింటిని ఒక కొలిక్కి తెచ్చి ఈ నెల 12 తర్వాత తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై దృష్టి పెడతామని అధికారులు చెబుతున్నారు.

ఓటర్లలో అపోహలు...

ఈసీ పొడిగించిన గడువు పట్ల ఓటర్లలో అనేక అనుమానాలు ఉన్నాయి. దీంతో చాలా చోట్ల గందరగోళం తలెత్తుతోంది. ప్రస్తు తం ఈసీ పొడిగించిన గడువు డిసెంబరు 9 వరకు వచ్చి ఉన్న అభ్యంతరాల పరిష్కారానికే తప్ప కొత్తగా దరఖాస్తు చేసుకోవ డానికి కాదు. ఇదే సమయంలో ఫాం6 ద్వారా కొత్త ఓట్ల నమోదు కూడా ఇప్పుడు సాధ్యపడదు. తుదిప్రచురణ వచ్చాక అప్పుడు యథావిధిగా ఫాం6లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పుడు పొడిగించిన సమయం కేవలం డిసెంబరు 9 వరకు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారానికి మాత్రమే.

ఈసీఐ ప్రతినిధుల సమావేశం తర్వాత..

వాస్తవానికి ఈసీఐ ప్రతినిధులు రెండు రోజుల పాటు ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై జిల్లా కలె క్టర్, ఎస్పీలతో సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమావేశాల్లోనే మరింత పకడ్బందీగా సవరణ ప్రక్రియ చేపట్టా లంటే తుది ప్రచురణ గడువు కొంచెం పొడిగిస్తే మంచిదనే సూచ నలను కొంతమంది అధికారులు చేసినట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే ఈ పొడిగింపు ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. దీనితో ఆయా రాష్ట్రాల సీఈవోలు సైతం కొంచెం సమయం ఇవ్వాలని ఈసీని కోరిన ఫలితమే తుది ప్రచురణ తేదీ జనవరి 22కు మారినట్లు తెలుస్తోంది

సిమిలర్ ఎంట్రీలతోనే తకరారు..

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 30,000కు పైనే సిమిలర్ ఎంట్రీలు నమోదయ్యాయి. వీటిలో పీఎస్ఈ(ఫొటో సిమిలర్ ఎంట్రీ)లదే అధిక భాగంగా ఉంది. క్లెయిమ్‌ల పరిష్కారంలో వీటి కోసమే ఎక్కువ సమయాన్ని యంత్రాంగం వెచ్చించవలసి వచ్చింది. పైగా వీటిని నియోజకవర్గాల పరిధిలోని ఈఆర్‌వో లాగిన్‌లలోకి నేరుగా ఈసీనే పంపించింది. సిమిలర్ ఫొటోలలో కొన్ని పక్క రాష్ట్రం పరిధిలో ఉండడంతో చాలా ఓట్లకు సంబంధించి టెక్నికల్ సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. చాలావరకు పరిష్కరించినా ఇంకా వందల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రక్రియలో పాల్గొన్న సిబ్బందికి ఉపశమనం...

సవరణ ప్రక్రియకు గడువు ఈ నెల 12 వరకు ఈసీ పొడిగిం చినా ప్రక్రియలో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది చాలా వరకు ఉపశ మనం పొందారు. కేవలం నమోదయిన క్లెయిమ్‌ల మీద దృష్టి పెట్టడం తప్ప కొత్త దరఖాస్తులకు అవకాశం లేకపోవడం వల్ల ఒత్తిడి నుంచి ఊరట దక్కిందనే అభిప్రాయాన్ని రెవెన్యూ ఉద్యోగు లు వ్యక్తం చేస్తున్నారు. టెక్నికల్ అంశాలతో ముడిపడిన ఓట్లు చాలా తక్కువగా ఉన్నందువల్ల వాటిని గడువులోగా పరిష్కరి స్తామంటున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన బీఎల్‌వోలు కూడా పెద్ద రిలీఫ్ పొందినట్లు ఫీల్ అవుతున్నారు.

తుది ప్రచురణపై రాజకీయ పార్టీల డేగ కన్ను...

ఎన్నికల ఏడాది కావడంతో ఈసీ ఈనెల 22న విడుదల చేసే తుది ప్రచురణపై రాజకీయ పార్టీలు డేగకన్ను వేసి పరీక్షించను న్నా యి. జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి గుంటూ రులో పలు చోట్ల ఓట్ల అక్రమాలు భారీగా వెలుగు చూడడంతో తుది జాబితాలో పాలకపార్టీ ఏమైనా అవకతవకలకు పాల్పడే అవ కాశాన్ని కొట్టిపారేయలేమని టీడీపీ ఆరోపిస్తోంది. అందుకోసమే తుది జాబాతాను జల్లెడ పట్టి అర్హుల ఓట్లు తీసివేయడం జరిగితే తిరిగి చేర్చేవరకు పోరాటం చేస్తామని టీడీపీ నేతలు హెచ్చరిస్తున్నారు.



అమృత్ భారత్ రైలుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

అమృత్ భారత్ ట్రైన్‌కు ఘనస్వాగతం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 1 : కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ రైలుకు సోమవారం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో నాయకులు ఘనస్వాగతం పలికారు. బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జీ యోగయ్య యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి మోదీ దేశవ్యాప్తంగా ప్రయాణించే విధంగా అమృత్ భారత్ ట్రైన్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా అమృత్‌భారత్ ట్రైన్ డ్రైవర్లను సత్కరించారు.

రసకందాయంగా చీరాల రాజకీయం

» నూతన సంవత్సర వేడుకల్లో బలనిరూపణలు



మంత్రి పాలేటికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చీరాల, జనవరి 1: చీరాల రాజకీయం ఎప్పుడు రసకందాయమే. పాలక, ప్రతిపక్షాల కవ్వింపులు తారస్థాయికి చేరాయి. నూతన సంవత్సర వేడుకలను అందుకు వేదికగా కొందరు మరల్చుకోవటం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. అయితే, ఇక్కడ అధికారా పక్షంలోని అసమ్మత్తుల వాణి మాటలు, కోటలు దాటుతుండటంతో వైసీపీ శ్రేణుల్లో అంతర్మథనం మొద లయింది. ఇటీవల తుఫాన్ విపత్తుల నేపథ్యంలో బాపట్ల మండంలంలో పర్యటించిన సీఎం జగన్‌ను కలసిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తితో వెంకటేష్‌కు సర్జరీ జరిగిందా.. ఎలా ఉంది.. అవసరమైతే వీల్‌ఛైర్‌లోనైనా తిప్పండని జగన్ చెప్పారు. చీరాల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వెంకటేష్ అనేది చెప్పకనే చెప్పినట్లు అందరూ భావించారు.

ఇదిలాఉంటే నూతన సంవత్సర వేడుకల్లో భిన్న స్వరాలు వినిపించాయి. ఈక్రమంలో పలువురు నేతలు వారి గృహాలు, పార్టీ కార్యాలయాల వద్ద నిర్వహించిన కార్యక్రమాలు అందుకు దర్పణం పడుతున్నాయి. అందులో ప్రధానంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావును కలసి పలువరు పార్టీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బలరాంకు దూరంగా ఉంటున్న పాలేటి గత కొద్ది రోజులుగా ఐక్య క్రిస్మస్ వేడుకల పేరుతో పలు చర్చిలలో దుస్తులు పంపిణీ చేయటం, తాజాగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించటం రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. మాజీ ఎంపీ చిమటా సాంబు తన రాజకీయ అడుగులకు సంబంధించిన కార్యాచరణను ప్రకటిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించటం కూడా రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది,

చీరాల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం పందిళ్లపల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అటు పర్చూరు నియోజకవర్గం నుంచి, ఇటు చీరాల నియోజకవర్గం నుంచి పలువురు అధికారుల, పార్టీలకు అతీతంగా ఆయా పార్టీల శ్రేణులు ఆమంచిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపటం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇక ఎమ్మెల్సీ పోతుల సునీతను కొందరు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఒక వైపు రాజకీయవేడి రగులుతున్న తరుణంలో ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తికి సంబంధించిన నూతన వేడుకలు జరగకపోవటం చర్చనీయాంశమైంది. ఇటీవల వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించలేదనే మాటను వారి వర్గీయులు చెప్తున్నారు.



కొండయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య టీడీపీ కార్యాలయంలో, జనసేన రాష్ట్ర కార్యదర్శి, ఆమంచి స్వాములు(శ్రీనివాసరావు) పందిళ్లపల్లిలోని తన గృహంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వారి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో ఆయా పార్టీల శ్రేణులతో పాటు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

మూలనపడిన ఎత్తిపోతల పథకం

» తుప్పుపట్టిపోతున్న సామగ్రి

» పట్టించుకోని అధికారులు » ఆందోళనలో రైతులు

దర్శి, జనవరి 1 : వందలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా ఏర్పా టు చేసిన ఎత్తిపోతల పథ కం అధికారుల నిర్లక్ష్యం వ లన ఏళ్ల తరబడి మూలనపడింది. బిగించిన మో టా ర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు తుప్పుపట్టి పోతున్నా ప ట్టించుకున్న వారే లేరు. మండలంలోని తూర్పువెంకటాపురం పెద్దవాగుపై 2000లో ఎత్తిపోతల పథకం నిర్మించారు. కొద్దిరోజులు పొలాలకు నీరు అందించిన అనతరం పైపులైన్లు లెవల్స్ ప్రకారం లేకపోవడంతో అవి దెబ్బతిన్నాయి. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. మ ళ్లీ కొద్దిరోజులు నీరందించే ప్ర యత్నం చేసినప్పటికీ విఫలమైంది. పూర్తి స్థా యిలో పైపులైన్లను లెవల్స్ ప్ర కారం వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఖర్చు అధికమవుతుందనే ఉద్దేశంతో అ ధికారులు చాల కాలం పట్టిచుకోలేదు. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో పా టు నిధుల కొరత వలన మర్మతులకు నోచుకోలేదు. దీంతో ఏకంగా ఎత్తిపోతల పథకం మూలనపడింది. చుట్టుపక్కన సు మారు 200 ఎకరాలకు నీరు అం దించేందుకు ఏర్పాటైన ఈ పథకం మూలన పడడంతో రైతులకు తీరని అ న్యాయం జరిగింది. ఇప్పటికైనా పథకాన్ని పునరుద్ధరించి సాగునీటిని అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



నిర్లక్ష్యం నీడలో ఎత్తిపోతల పథకం

జోష్.. రివర్స్..!



జనార్దన్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్తున్న శ్రేణులు

» టీడీపీ నేతల వద్దకు క్యూకట్టిన అభిమానులు
» స్థానికంగా లేని ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు
» ఫోన్‌కు కూడా దూరంగా మద్దిశెట్టి
» మంత్రి సురేష్‌కు తగిలిన గ్రూపుల సెగ
» కనిగిరిలో అన్న క్యాంటీన్‌కు విరాళాలు
» టీడీపీ నేతలను ఉద్యోగులు, అధికారులు కలవటం ప్రత్యేకం
» దర్శిలో జనసేన వేడుకల హడావుడి

మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో ప్రధాన పార్టీల నేతలంతా ఈ పర్యాయం నియోజకవర్గంలో ఉండి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రజలను కలిసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ వైసీపీలోని చాలామంది ముఖ్యులు మాత్రం వేడుకలకు దూరమయ్యారు. ఆ పార్టీ అధిష్ఠానం చేపట్టిన అభ్యర్థుల ఎంపిక లొల్లి తారస్థాయికి చేరటమే కారణమని తెలుస్తోంది. వేడుకల్లో పాల్గొన్న నాయకుల వద్ద కూడా పెద్దగా అభిమానుల సందడి కనిపించలేదు. చాలామంది ద్వితీయశ్రేణి నాయకులు కార్యకర్తలు కూడా నేతలను కలవలేదు. అదేసమయంలో టీడీపీ నేతల వద్ద ఆ పార్టీశ్రేణులు, అభిమానుల హడావుడి గతంకన్నా అధికంగా కనిపించింది. గత నాలుగేళ్లుగా కనిపించని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు టీడీపీ నేతల ఇళ్లకు వచ్చి కలిసి శుభాకాంక్షలు తెలపటం విశేషం. కొన్ని నియోజకవర్గాల్లో అయితే వైసీపీ శ్రేణులుగా ముద్రపడ్డ వారు కూడా టీడీపీ ఇన్‌చార్జిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేతల శిబిరాలు వెలవెలబోయాయి. ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలతోపాటు పలువురు నేతలు నియోజకవర్గాల్లో వేడుకల్లో కూడా పాల్గొనలేదు. మరోవైపు తెలుగుదేశం పార్టీ నేతల వద్ద అభిమానులు క్యూకట్టి కనిపించారు. ఈ పర్యాయం అనేకమంది టీడీపీ నేతలను అధికారులు, ఉద్యోగులు కూడా బహిరంగంగా కలిసి శుభాకాంక్షలు తెలపటం విశేషం.

మంత్రి సురేష్‌కు అసమ్మతి సెగ

కొండపి ఇన్‌చార్జిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రి సురేష్ కొండపి నియోజకవర్గ పార్టీశ్రేణులకు అందుబాటులో ఉండేవిధంగా ఒంగోలు కేంద్రంగా తన కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్నారు. సింగరాయకొండ మండలంలో రెండు వర్గాలుగా ఉన్న ఆ పార్టీ వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డిలు అనుచరులతో పోటాపోటీగా వచ్చారు. అయితే మంత్రి సురేష్ వద్ద అశోక్‌కుమార్‌రెడ్డికి ఇచ్చిన ప్రాధాన్యత తనకు ఇవ్వకపోవటంపై రవికుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరికి ఆయన మంత్రిని కలవకుండానే వెనుదిరుగుతూ 'రేపు పోటీ చేస్తావు కదా చూస్తా' అంటూ బెదిరింపు పలుకులతో ఆగ్రహావేశాలు వ్యక్తం చేయటం విశేషం. ఆయన నిరసన కార్యక్రమంతో చాలాసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇంకోవైపు డాక్టరు వెంకయ్య అనుచరులు ఎక్కువమంది ఆవైపుకు రాలేదు. సాధారణ కార్యకర్తలు, ఉద్యోగుల హడావుడి మాత్రం కనిపించింది. ఇక టీడీపీకి చెందిన ఎమ్మెల్యే స్వామిని ఆయన స్వగ్రామమైన నాయుడుపాలెంలోని గృహంలో కలిసేందుకు టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఆయనతో పాటు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, ఆయన తండ్రి నాయుడుపాలెం సమీపంలోని కంపెనీ వద్ద ఉండగా అక్కడకు పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కలవటం విశేషం.

ఒంగోలులో..

ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేనితో పాటు ఆయన తనయుడు ప్రణీత్‌రెడ్డి కూడా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్నారు. ఆయా సందర్భాలలో ఇద్దరిలో ఒకరైనా ఒంగోలులో ఉండటం ఇంతవరకు జరిగింది. తాజాగా ఆ పార్టీలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సోమవారం ఇద్దరు ఒంగోలులో లేకపోవటం చర్చనీయాంశమైంది. ఇటీవలే భారీగా జన్మదిన వేడుకలు జరుపుకున్నందున సోమవారం బాలినేని ఇక్కడ లేరని ఆ పార్టీ నాయకులు చెబుతున్నా తాజా రాజకీయ పరిస్థితులే వారు లేకపోవటానికి కారణంగా చెబుతున్నారు. మరోవైపు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పార్టీ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. పార్టీశ్రేణులతోపాటు అభిమానులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో ఆయనను కలిశారు. పార్టీ టికెట్ విషయంలో ఊహాగానాలు నెలకొన్నప్పటికీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆదివారం రాత్రి నుంచి స్థానికంగా జరిగిన పలు వేడుకల్లో పాల్గొనటం విశేషం. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆయన కుమారుడు సుధీర్‌లు కూడా ఒంగోలులోని వారి నివాసంలో వచ్చిన అభిమానులను కలిశారు. దర్శి నుంచి ఎక్కువగా అభిమానులు వచ్చి కలవటం కనిపించింది.

ఫోన్‌లో కూడా దొరకని మద్దిశెట్టి

ఈసారి పోటీకి వైసీపీ టిక్కెట్ లభించదని భావిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కానీ ఆయన సోదరుడు కానీ దర్శిలో వేడుకలకు దూరంగా ఉన్నారు. ఫోన్‌లో శుభాకాంక్షలు అందుకునేందుకు కూడా మద్దిశెట్టి అందుబాటులో లేకపోవటం చర్చనీయాంశంగా మారింది. అయితే వైసీపీ టిక్కెట్ లభించే అవకాశం ఉన్న మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, ఆయన తల్లి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మతో కలిసి దర్శిలోని తన నివాసంలో వేడుకలు జరుపుకొన్నారు. అలాగే ఈసారి జనసేన నేత గరికిపాటి వెంకట్ వద్ద కూడా అభిమానుల హడావుడి అధికంగా కనిపించింది. ఆయనను కార్యాలయంలో ఉండగా పెద్దసంఖ్యలో వచ్చిన అభిమానులు కలిశారు. ఆయన జనసేన స్థానిక నాయకుడు రమేష్ ఇంటికెళ్లి కలిసి ఆయన మద్దతు కూడా పొందారు. టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు నగర పంచాయతీ ఛైర్మన్ పిచ్చయ్యలను వారి గృహంలో టీడీపీ శ్రేణులు కలిశారు.



బాలినేనికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కనిగిరిలో డాక్టరు ఉగ్ర వినూత్నంగా...

కనిగిరిలో టీడీపీ నేత డాక్టరు ఉగ్రనరసింహారెడ్డి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చేవారు పూలదండలు, బొకేలు తేవద్దని ఆ డబ్బును అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరాళాలుగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పెద్దసంఖ్యలో ఆయనను కలిసిన అభిమానులు అన్నా క్యాంటీన్ నిర్వహణకు భారీగా విరాళాలు ఇచ్చారు. పలుశాఖల ఉద్యోగులు, అధికారులు కూడా కలవటంతో పాటు వైసీపీ అభిమానులు కూడా పెద్దసంఖ్యలో వచ్చి డాక్టరు ఉగ్రకు మద్దతు తెలపటం నియోజకవర్గంలో చర్చగా మారింది. మరోవైపు ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించుకున్నారు. వైసీపీలో అసమ్మతివర్గంతో పాటు వారి అనుచరులు కూడా ఆవైపు రాలేదు. పోలీసు, రెవెన్యూ అధికారుల హడావుడి కనిపించింది.

గిద్దలూరు, వైపాలెంలో..

గిద్దలూరులో టీడీపీ నాయకులు మినహా వైసీపీ నేతలెవరూ కూడా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనకపోవటం ప్రత్యేకం. ఎమ్మెల్యే రాంబాబు హైదరాబాద్ వెళ్లగా ఆ పార్టీ టికెట్ ఆశిస్తూ హడావుడి చేస్తున్న నాయకులు కూడా గిద్దలూరులో కనిపించలేదు. అయితే మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంటికి పెద్దసంఖ్యలో నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే రాంబాబుకు మద్దతుగా ఉన్న పలువురు కూడా వచ్చి అశోక్‌రెడ్డిని కలవటం కనిపించింది. ఉద్యోగులు పెద్దసంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వైపాలెంలోను వైసీపీ నాయకులు ఎవరూ వేడుకలు జరుపుకోకపోవటం విశేషం. టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు పార్టీ కార్యాలయంలో ఉండగా పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో వచ్చి కలిశారు. రాజకీయాలకతీతంగా పలు సంఘాల వారు వైసీపీ అభిమానులుగా ఇప్పటివరకు ఉన్న పలువురు వచ్చి ఆయనను కలవటం విశేషం. వైసీపీ టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న అజితారావు సోమవారం ఉదయానికి వైపాలెం వచ్చి అందుబాటులో ఉండగా వైసీపీలోని ఒక వర్గానికి చెందిన కొందరు కలవటం కనిపించింది. మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి స్థానికంగా లేకపోగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని వైసీపీ శ్రేణులు కలిశారు. టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద ఈసారి భారీ హడావుడి కనిపించింది.

అద్దంకి, పర్చూరులో..

అద్దంకి, పర్చూరు టీడీపీ ఎమ్మెల్యేలు ర వికుమార్, సాంబశివరావులు ఈసారి కూడా స్థానికంగా వేడుకలకు దూరంగా ఉన్నారు. వైసీపీ అద్దంకి ఇన్‌చార్జి హనిమిరెడ్డి అద్దంకిలో, మాజీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య ఒంగోలులో వేడుకల్లో పాల్గొన్నారు. వైసీపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి హనిమిరెడ్డిని కొందరు ఒంగోలులో చైతన్యను మరికొందరు కలిశారు. తటస్థ నాయకులు ఇద్దరి వద్దకు పోయారు. పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ సోమవారం నియోజకవర్గానికి రాలేదు. పందిళ్లపల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన వారిని కలిశారు. పార్టీలోని అసమ్మతి నాయకులెవరూ కలవలేదు. చీరాలలో టీడీపీ ఇన్‌చార్జి కొండయ్యను గతంకన్నా భారీగా టీడీపీ శ్రేణులు, తటస్థవాదులు కలవటం విశేషం.

మంత్రి సురేష్‌కు సమ్మె సెగ

» ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు
» వినతిపత్రం అందజేసిన మున్సిపల్ కార్మికులు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 1 : మంత్రి సురేష్‌కు మున్సిపల్ కార్మికుల సమ్మె సెగ తగిలింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మునిసిపల్ వ ర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) చేపట్టిన సమ్మె సోమవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ మేరకు నిరసనలో భాగంగా మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద నుంచి చేపట్టిన కార్మికుల నిరసన ర్యాలీ సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయం వరకు సాగింది. కార్మికులు మంత్రి సురేష్‌కు వినతిపత్రం అందించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్పటికే అక్కడ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంత్రిని కలిసేందుకు భారీగా జనం వచ్చారు. ఇదే సమయంలో సమ్మె చేస్తున్న కార్మికులు వచ్చి ఆందోళనకు దిగడంతో గందరగోళం నెలకొంది. తర్వాత లోపలికి అనుమతించడంతో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. తాము అనేక రకాలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. దీనిపై మంత్రి సురేష్ మాట్లాడుతూ మంగళవారం జరిగే కేబినెట్ సమావేశంలో మాట్లాడుతామని తెలిపారు. ఇప్పటికే కొంతమంది కార్మికుల సమస్యలపై సమాలోచన చేశామన్నారు. దీనిపై ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని, మంగళవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో అంగన్‌వాడీలు, సమగ్రశిక్ష, మునిసిపల్ కార్మికుల సమ్మెలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న హెవీ వెకిల్స్ డ్రైవర్లకు, శానిటేషన్ వాహన డ్రైవర్లకు, అండర్‌గ్రౌండ్ కార్మికులకు, మలేరియా కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఈ నెల నుంచి రూ.6వేలు పెంచుతామని జీవో జారీచేసినట్లు తెలిపారు. అలాగే విజయవాడలో జరిగే మంత్రివర్గ సమావేశంలో సీఐటీయూ, మునిసిపల్ కార్మికుల రాష్ట్రనాయకులతో మాట్లాడి కార్మికుల 13 డిమాండ్లపై చర్చిస్తామని తెలిపారు. దీనిపై సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మంత్రి సురేష్ హామీలతో సమ్మె విరమించారని, సమస్యలన్నీ పరిష్కారమైనట్లు ప్రచారం జరుగుతుందన్నారు. అయితే గతంలో అనేకసార్లు మాటల రూపంలో హామీలు ఇచ్చారని, కానీ జీవో రూపంలో అమలుచేయలేదన్నారు. మునిసిపల్ కార్మికుల సమ్మె విరమించలేదని, యథాతథంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేసే వరకు ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు.

మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల బైఠాయింపు

» 21వ రోజుకు చేరిన సమ్మె
» సీఎంతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి



మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నిరసన

ఒంగోలునగరం, జనవరి 1 : డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు. స్థానిక ప్రకాశం భవనం వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు సోమవారం పురపాలక శాక మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యాలయం వద్ద పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్‌వాడీ వర్కర్సు అండ్ హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులు మంజూరు చేయాలని, కనీస వేతనాలు అమలుచేయాలని న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవటం శోచనీయమన్నారు. జనవరి ఫస్ట్ కానుకగానైనా ముఖ్యమంత్రి డిమాండ్లను పరిష్కరిస్తారని ఆశించామన్నారు. ప్రభుత్వ మొండివైఖరి కారణంగా రాష్ట్రంలోని 16వేల మంది అంగన్‌వాడీలు రోడ్డున పడ్డారని ఆమె అన్నారు. అనంతరం యూనియన్ నాయకులు మంత్రి సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని కోరారు. న్యాయమైన కోర్కెలు తీర్చి అంగన్‌వాడీల కుటుంబాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆగబోదని స్పష్టం చేశారు. కాగా జిల్లాలోని అన్నిప్రాంతాల్లో అంగన్‌వాడీల దీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల కేంద్రాల్లో అంగన్వాడీలు తమ నిరసన గళాన్ని వినిపించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేవీసుబ్బమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా నాయకులు హెమీమా, ప్రశాంతి పాల్గొన్నారు.

ట్రాక్టర్ అదుపు తప్పి రైతు మృతి



వీరయ్య మృతదేహం

ముండ్లమూరు, జనవరి 1 : మండలంలోని కెల్లంప ల్లి పంచాయతీ పరిధి బ సవాపురం గ్రామానికి చెం దిన కొట్నాల వీర య్య (48) అ నే రైతు సోమవారం మధ్యాహ్నం ట్రాక్టర్‌పై పొలం వెళ్తూ అదుప తప్పి చెరువులో పడి అక్కడి కక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గొల్లపాటి వెంకటేశ్వర్లుకు చెందిన ట్రాక్టర్‌ను తన పొలంలో నూగు పంట వేసేందుకు తీసుకు వెళ్తుండగా గ్రామంలోని చెరువు కట్ట మీదుగా పొలం వెళ్తుండగా చిల్ల చెట్లను తప్పిచ బోయి వెంకటేశ్వర్లు అదుపు చేయలేక చెరువులో ట్రాక్టర్‌ను బో ల్తా కొట్టించాడు. డ్రైవర్ పక్కనే కూర్చున్న వీరయ్య చెరువు లో ట్రాక్టర్ కింద ప డిపోయాడు. దూరం నుంచి పక్క పొలాలు రైతులు చూసి పరిగెత్తుకొని వచ్చి ట్రాక్టర్ కింద పడ్డ వీరయ్య, వెంకటేశ్వర్లు, తీసే ప్ర యత్నం చేశారు. అప్పటికే వీ రయ్య మృ తి చెందాడు. వీరయ్యకు భార్య లచ్చమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వీరయ్య మృతి చెందడంతో ఆకుటుంబం అంతా శోక సంద్రంలో మునిగి పోయారు. లచ్చమ్మ ఫిర్యాదు మేరకే ఎస్ఐ యూ వెంకట కృష్ణయ్య కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు ఇటీవల నెల రోజుల క్రితమే ట్రాక్టర్‌ను గ్రామంలోని వేరే వ్యక్తి వద్ద కొనుగోలు చేశారు.

ఘనంగా కంబల్ గంధ మహోత్సవం

పామూరు, జనవరి 1 : పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ హజరత్ సయ్యద్ కరిముల్లాషా కాదిరి ఉరఫ్ కాలేషా పీర్ దర్గా 58 వ కంబల్ గంధ మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. స్వామి వారి గంధాన్ని ఫకీర్ల జరబ్‌లలో మేళతాళాలతో సౌరంగ్ బాజాలతో ముజావర్లతో ఊరేగించారు. గంధాన్ని తెల్లవారుజామున దర్గావద్దకు చేర్చి భక్తులకు పంపిణీ చేశారు. పొ దిలికి చెందిన బిస్మిల్లా ఇంజనీరింగ్ వర్క్ జిలాని, బషీర్ ఉన్నీసా దంపతుల కుమారులు దర్గాకు పూల డెకరేషన్, తాజ్ షామియానా, సప్తయర్ ఖాదర్ బాషా లైటింగ్, కొత్తపల్లి లక్ష్మీనరసింహ సెంట్రింగ్ వారితో ప్రసాదం అందజేశారు. భక్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి 10 గంటలకు మిలాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో హిందుముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమాలు దర్గా ముతవల్లి ముజావర్ పొదిలి గౌస్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.

వైసీపీలో ఎవరి దారి వారిదే!

» అద్దంకిలో హనిమిరెడ్డి, ఒంగోలులో కృష్ణచైతన్య నూతన సంవత్సర వేడుకలు
» అయోమయంలో కార్యకర్తలు
» తుఫాను ప్రభావంతో రైతులు నష్టపోయారని ఎమ్మెల్యే రవికుమార్ వేడుకలకు దూరం


ఒంగోలులో కృష్ణచైతన్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నేతలు

అద్దంకి, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లోనూ వైసీపీ వర్గీయులు ఎవరి దారి వారిదే అన్నట్లుగా న డిచారు. టీడీపీ వర్గీయులు మాత్రం నూతన సంవత్సర వేడుకలను అట్టహాసం లేకుండా జరుపుకున్నారు. ఇటీవల తుఫాన్ తాకిడికి పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో టీడీపీ క్యాడర్‌కు నూతన సంవత్సర వేడుకలు భారం కాకూడదు అన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే రవికుమార్ దూరంగా ఉన్నట్టు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా జన్మదిన వేడుకలు, నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నికలు సమీప స్తున్న సమయంలో ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలని టీడీపీ క్యాడర్ భావించినప్పటికి తుఫాన్ రూపంలో వచ్చిన విపత్తుతో ఈ ఏడాది కూడా వేడుకలకు దూరంగా ఉండాలని రవికుమార్ సూచించినట్లు తెలుస్తోంది.

వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఇటీవల నియమితులైన పానెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ముందస్తుగానే పెద్దఎత్తున ప్రచారం చేసినప్పటికీ అందిన స్థాయిలో స్పందన కనిపించలేదు. హనిమిరెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని సింగరకొండ రోడ్డులో కొత్తగా వైసీపీ కార్యాలయం నిర్మాణంచేసి సోమవారం ప్రారంభించారు. అక్కడే నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ తదితరుల ఆధ్వర్యంలో భారీ గజ మాలతో సత్కరించారు. నూతన సంవత్సర వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చేలా ప్రత్యేక వాహనాలను సైతం ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఆయినప్పటికీ ఆశించిన స్థాయిలో క్యాడర్ నుంచి స్పందన రాలేదని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

ఒంగోలులో కృష్ణచైతన్య ఆధ్వర్యంలో..

ఇటీవలవరకు వైసీపీ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఒంగోలులో జరిగాయి. అద్దంకి పట్టణంతో పాటు మండలాల్లోని పలుగ్రామాల నేతలు స్వయంగా తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీల అధ్యక్షుడు చింతల పేరయ్య, యర్రం శ్రీనివాసరెడ్డి, రావి శ్రీధర్, జ్యోతి హనుమంతరావు, పీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి పీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో అత్యంత కలయిక ఏర్పాటు చేశారు. వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న సందిరెడ్డి రమేష్ ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటుచేసి పట్టణంలోని వైసీపీ నాయకులతో పాటు పలువురు టీడీపీ నేతలను కూడా ఆహ్వానించటం చర్చనీయాంశంగా మారింది.

అయోమయంలో కార్యకర్తలు

ఒకవైపు హనిమిరెడ్డి, మరోవైపు కృష్ణచైతన్య మధ్య లో సందిరెడ్డి రమేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఎవరికి వారే నూతన సంవత్సర వేడుకలు నిర్వహించటం వైసీపీ క్యాడర్‌ను ఒకింత అయోమయానికి గురి చేసింది. పలువురు నేతలు, కార్యకర్తలు మాత్రం ఎందుకు వచ్చిన తంటాలే అనుకుంటూ అన్నిచోట్లకు హాజరుకావటం విశేషం.


వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాకాని రాధాకృష్ణమూర్తి, తదితరులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బల్లికురవ, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను ఆదివారం బల్లికురవలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య కేక్ కట్ చేశారు. పోలీసు స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్, కార్యాలయాల్లో ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుమతి, కార్యదర్శుల సంఘనేతలు అనీల్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, మోహనరంగారావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్: అద్దంకిలోని చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సోమవారం కలెక్టర్ రంజిత్‌బాషాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చినగంజాం: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. పలు చర్చిలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు ఆలయాలలో జరిగిన ఆర్జితసేవల్లో గోత్రనామాలతో అర్చనలు, అభిషేకాలు జరిపారు. దేవాలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. చినగంజాం నందున ఫిల్లింగ్ స్టేషన్ వద్ద నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోపిరాల గ్రామ పెద్దలు కేకు కట్ చేసి, 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు.

పర్చూరు: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు శ్రేణులు, పలువురు నేతలు అభినందించారు. ఎమ్మెల్యే ఏలూరి నియోజకవర్గంలో చేసిన పాదయాత్ర, అభివృద్ధి తీరు తెన్నులను వివరిస్తూ ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్ శిష్యుడు చిన్నాపాట ఆలపించారు. ఆపార్టీ నాయకులు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, పట్టణ అధ్యక్షుడు అగ్గిరగుంటాల వెంకటకృష్ణారావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు కోమరి శేషబ్రహ్మచారి, యద్దనపూడి మండల పార్టీ అధ్యక్షుడు రంగయ్య చౌదరి, మానం హరిబాబు, మక్కెన శేషగిరిరావు, కొండగుంట శివనాగేశ్వరావు, కొల్లా శివరాంప్రసాద్, మల్లాది సురేష్, లక్కిపోగు సుమన్, దాసి కిరణ్, గడ్డె చిన్న పరాన్ సమీర్, షేక్ జబీర్, షేక్ ట్విన్స్, షేక్ గౌస్, కన్నెగంటి సాంబయ్య, చెరుకూరి శ్రీధర్(దింపయ్య), లక్కీ త్రిహరి, సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ


పమిడిపాడులో వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

మేదరమెట్ల, జనవరి 1: మండలంలోని పమిడిపాడులో టీడీపీ మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక చర్చిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాజకీయంగా, ఆరోగ్యంగా అన్నివిధాల బాగుండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వంద మందికి పైగా మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూనమనేని హనుమంతరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు ఆర్థికసాయం

అద్దంకిటౌన్, జనవరి 1: సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారు. గత మూడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈసందర్భంగా సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ అద్దంకి మండల శాఖ ఆధ్వర్యంలో సమ్మెలో ఉన్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రూ.నాలుగు వేల ఆర్థికసాయాన్ని ఎంఈవో బీసుదారకరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మరాది నాగరాజు, కరి రామయ్య, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చెంచురామారావు

పంగులూరు, నవంబరు 1: పంగులూరుకు చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు చేజర్ల చెంచురామారావు ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపికయ్యారు. బాపట్లలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో ఆయనను ఎంపికచేయ్యారు. సంఘ ప్రతినిధులు కంకణాల శ్రీనివాస్, రహంతుల్లా, తన్నీరు వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మీనారాయణ, ఆరిక సుబ్బారావు, నారాయణ, పలువురు ఉపాధ్యాయులు సోమవారం పంగులూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనను అభినందించారు.

టీడీపీ ఫ్లెక్సీ చించివేత

చీరాల, జనవరి 1: మండల పరిధిలోని ఈపురుపాలెం గ్రామంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి చించివేశారు. ఇందుకు సంబంధించి మాజీ జడ్పీటీసీ గుడ్డంకి చంద్రమౌళి ఈపురుపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈపురుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఫ్లెక్సీ చించివేత రాజకీయ ప్రాధాన్యత సంతరించుకోవటంతో పరిణామాలు ఎలా ఉంటాయోనని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పొట్టేళ్ల పోటీలు

పంగులూరు, జనవరి 1: మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారి పక్కన ముప్పవరం, జేబీపాలెం గ్రామాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం పొట్టేళ్ల పోటీలు నిర్వహించారు. పోటీలను తిలకించేందుకు ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి పేద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు అందజేసినట్లు సమాచారం. పర్చూరు మండలం ఉప్పుటూరు, కొరిశపాడు మండలం మేదరమెట్ల, అద్దంకి మండలం కొత్తపల్లి గ్రామాలకు సంబంధించిన పొట్టేళ్లకు వరుస బహుమతులు గెలుపొందాయి.

సమస్యల పరిష్కారంలో మాటతప్పిన ప్రభుత్వం

» సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి ధ్వజం
» మున్సిపల్ కార్మికులకు సంఘీభావం

అద్దంకిటౌన్, జనవరి 1: కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండే ప్రతి కుటుంబం సీఎం జగన్మోహన్‌రెడ్డిని సాగనంపే కార్యక్రమానికి ప్రచారం మొదలుపెడతామని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డిరమాదేవి హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె సోమ వారానికి 7వ రోజుకు చేరుకుంది. సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లుతో కలిసి ఆమె దర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు, అంగన్‌వాడీలు, సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా అణచివేయాలని చూస్తుందో, మోసం చేసిందో ప్రతిరోజు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇతర సంఘాలన్నీ సమ్మెలోకి దిగుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పెసుబాక ఆదాము, గాలి బీష్మా, బత్తుల కృష్ణ, అంజలి, ఆలివేలు, తది తరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మేదరమెట్ల, జనవరి 1: మండలంలోని కృష్ణంరాజు వారిపాలెం శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాగరాజస్వామి ఆవిష్కరించారు. సోమవారం ఉదయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు వీటిని పంపిణీ చేశారు.

బెదిరింపులకు భయపడొద్దు!

» ప్రభుత్వం మెడలు వంచి అంగన్‌వాడీల హక్కులు సాధిస్తాం
» ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

బల్లికురవ, జనవరి 1: మొండిగా వ్యవరిస్తున్న వైసీపీ ప్రభుత్వ మెడలు వంచి అంగన్‌వాడీల హక్కులు సాధిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి పేర్కొన్నారు. బల్లికురవలో గత 21 రోజుల నుంచి తమ సమస్యలపై సమ్మె చేస్తున్న కార్యకర్తలకు ఆమె సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మె చేస్తున్న కార్యకర్తలను ప్రభుత్వం బెదిరిస్తుందని, ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు.


బల్లికురవలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

మాటకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపని దయ అంటారని, అదే దేవుడి దయతో జీతాలను పెంచాలని పెంపుదల చేసి లక్ష మంది అంగన్‌వాడీ కార్యకర్తల కుటుంబాలను కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇదే మొండి వైఖరితో ముందుకు వెళితే ఓటు అనే ఆయుధంతో ఈ రాక్షస ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకటో


మార్టూరులో కోలాటం ద్వారా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

తేది తర్వాత సమ్మె విరమించాలని, లేకుంటే విధుల నుంచి తప్పిస్తామని ప్రభుత్వం చెబుతుందని అన్నారు. అలాంటి చర్యలు చేపడితే ఈ ప్రభుత్వం మనుగడ కూడా కష్టమవుతుందని చెప్పారు. ఒకనాడు తమిళనాడులో కూడా ఇదే పద్ధతిలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించి అధికారాన్ని పోగొట్టుకుందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, జి.శారద, నాగమణి, సునంద, నిర్మల, శ్రీలలిత, భారతి, సరస్వతి, సత్యవతి, శివపార్వతి, శ్రీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అణచాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండమే!

అద్దంకిటౌన్, జనవరి 1: పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 20వ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన దర్నా శిబిరాన్ని రమాదేవి, సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, బీసీసీ నాయకులు మండా జోషప్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో పాటు సమాజంలోని పలు వర్గాలు మద్దతు కూడగట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు.

పంగులూరు: సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీలు సోమవారం పంగులూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం కొనసాగించారు. చిన్నారులచే మ్యూజికల్ చైర్ నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సంతమాగులూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం నూతన సంవత్సర వేడుకలు దర్నా శిబిరంలో నిర్వహించారు. సోమవారం జరిగిన దర్నాలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, సీహెచ్ గంగయ్య, తంగిరాల వెంకటేశ్వర్లు, ఆర్‌వీయ్య తదితరులు పాల్గొని



సమస్యలు పట్టించుకోరా..

మార్టూరు, జనవరి 1: అంగన్‌వాడీలు జగన్ ఫ్లెక్సీ సాక్షిగా కోలాటం ప్రదర్శిస్తూ తమ నిరసన కొనసాగించారు. సోమవారం మండల కాంప్లెక్స్ సమీపంలో సర్వీస్ రోడ్డు పక్కన జగన్ ఫ్లెక్సీ వద్ద అంగన్‌వాడీలు కోలాటం ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. రోడ్డుపై కూర్చొని తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. జనసేన పార్టీ నాయకుడు ఎం.కిషోర్ సంఘీభావం తెలిపారు. సీఐటీయూ నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు, ఎనికపాటి రాంబాబు తదితరులు సంఘీభావం ప్రకటించారు.

గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు..

చినగంజాం, జనవరి 1: తాము గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైనే ప్రశ్నిస్తున్నామని అంగన్‌వాడీలు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 21వ రోజు కొనసాగింది. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సంకల్పం వీడం, సమ్మె వదలం అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు నినదించారు. అంగన్‌వాడీలు కోలాటం వేస్తూ నిరసన తెలిపారు.

సీఐటీయూ జిల్లా నాయకుడు జీప్రతాప్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరుద్యోగుల విషయంలో మొండివైఖరి అనుసరించడం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఇంటర్ కళాశాలల్లో..
40 రోజుల ప్రత్యేక కార్యాచరణ

» మార్చి 1 నుంచి 18 వరకు పరీక్షలు
» ఆర్‌జేడీ వీవీ సుబ్బారావు

అద్దంకి టౌన్, జనవరి 1: ఇంటర్ కళాశాలల్లోని విద్యార్థులకు పరీక్షలకు మరింత ఆసక్తిగా పెంచేందుకు 40 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్టు ఆర్‌జేడీ, పరీక్షల నియంత్రణ అధికారి వీవీ సుబ్బారావు తెలిపారు. సోమవారం అద్దంకి వచ్చిన ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విలేకరులతో మాట్లాడారు. కళాశాలల స్థాయిలోనే రోజుకో సబ్జెక్టుపై పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఇవిదంగా నలభై రోజుల ప్రణాళిక రూపొందించాలని కళాశాలల యాజమాన్యాలకు సూచించినట్టు చెప్పారు.


ఆర్‌జేడీ సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అద్దంకిలోని జూనియర్ కళాశాలల యాజమాన్యాలు

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం 5.30 లక్షల మంది, ద్వితీయ సంవ త్సరం 4.60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఆర్‌జేడీ సుబ్బారావు చెప్పారు. మార్చి 1 నుండి 18 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 10, 20 తేదీలలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి చివరి నాటికి ప్రశ్నపత్రాల మూల్యాంకనం పూర్తవుతుందన్నారు.

రాష్ట్రంలో ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల కమబద్ధీకరణ ప్రక్రియ సంక్రాంతి పండుగలోపు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆర్‌జేడీ తెలిపారు. ఆర్‌జేడీని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో పాటు పట్టణంలోని వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

పిట్టువారిపాలెం(చీరాలటౌన్), జనవరి 1: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చీరాల మండలం పిట్టువారిపాలెం శివారులో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన బుర్ర వెంకట సుబ్బారావు(38)కు భార్య అంబిక, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఆయన పొలంకు ట్రాక్టర్‌తో వెళ్లాడు. రాత్రి 11.30 గంటల సమయంలో ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఈపురుపాలెం ఎస్ఐ జనార్దన్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

మార్టూరులో వైసీపీ ఫ్లెక్సీల చించివేత

మార్టూరు, జనవరి 1: మార్టూరు సెంటర్‌లో వైసీపీ ఫ్లెక్సీలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించిన వ్యక్తులు కావాలనే ఫ్లెక్సీలు చించివేశారా, ఎవరైనా కిరాయికు ఉంచి చించివేయించారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. నూతన సంవత్సర వేడుకలను అదునుగా చేసుకుని గ్రామంలో గొడవలు సృష్టించడానికి ఎవరైనా ఈ చర్యలకు పాల్పడి ఉంటారా అనే అనుమానాలను నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

ఈవిషయమై సోమవారం సాయంత్రం సీఐ ఆశేష్‌రాజారావు, ఎస్ఐ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కొంతమంది వైసీపీ నేతలను స్టేషన్‌కు పిలిపించి ఈచర్యలకు పాల్పడిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసులు ఈదిశగా పలువురు యువకులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
మంగళవారం, 2 జనవరి 2024

గఘన విజయం



కొత్త ఏడాది షార్‌లో తొలి ప్రయోగం సక్సెస్ సంబరాలు

నాల్గవ దశలో రాకెట్ నుంచి విడిపోతున్న ఉపగ్రహం

సూళ్లూరుపేట, జనవరి 1: పీఎస్ఎల్వీ 60వ ప్రయోగం శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో కొత్త ఉత్సాహం నింపింది. సంవత్సరం ప్రారంభపు రోజున ఇస్రోకి లభించిన విజయంగా భావిస్తున్నారు. ఇస్రో విజయాశ్వంగా భావించే పీఎస్ఎల్వీ-సీ 58 రాకెట్ సోమవారం ఉదయం ఎక్స్‌పోశాట్ ఉపగ్రహంతో పాటూ కీలక పరిశోధనలకు ఉపయోగపడే పది పరికరాలను అంతరిక్షంలోకి చేర్చింది. ఇస్రో భవిష్యత్ ప్రయాణానికి ఈ ప్రయోగాలు చాలా ప్రాధాన్యం కలిగినవి.

● సంబరాలు

ఆదివారం ఉదయం 8.10 గంటలకు మొదలైన రాకెట్ కౌంట్‌డౌన్ 25 గంటలపాటు కొనసాగింది. సోమవారం ఉదయం 9.10 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ గగనతలంలోకి పీఎస్ఎల్వీ దూసుకెళ్లింది. ఏ రకమైన తడబాటు లేకుండా నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని, పరికరాలనూ ప్రవేశపెట్టడంతో షార్‌లో సందడి వాతావరణం నెలకొంది. శాస్త్రవేత్తలు, ఇస్రో ఉద్యోగులు పరస్పరం అభినందించుకుంటూ కనిపించారు. హ్యాపీ న్యూ ఇయర్‌తో పాటూ కంగ్రాట్స్ అనే మాట అందరినోటా వినిపించింది. విజిటర్స్ గ్యాలరీలో ప్రయోగాన్ని చూసేందుకు వచ్చినవారి చప్పట్లతో, ఈలలతో ఆ ప్రాంతం మార్మోగింది. అంతరిక్షంలోకి పంపిన పది పరిశోధక పరికరాల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా శ్రీహరికోట నుంచి ప్రయోగాన్ని వీక్షించారు.


రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న సందర్శకులు

న్యూ ఇయర్ జోష్!

- ఉత్సాహంగా ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం
- ఆలయాలు, సాయిమందిరాలు కిటకిట
- రాజకీయ నేతల ఇళ్లలో సందడి




నెల్లూరు : బాలాజీనగర్‌లోని అద్దాల సాయిబాబా మందిరంలో..

నెల్లూరు (సాంస్కృతికం) : ఆంగ్ల సంవత్సరాదిని జిల్లావాసులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. 2023లో ఎదురైనా తీపి, చేదుజ్ఞాపకాలను మరిచిపోయి 2024లో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరాదిని ఆహ్వానిస్తూ సోమవారం తెల్లవారుజామున యువత హంగామా చేసింది. ప్రధాన కూడళ్లు, రోడ్లపై బాణసంచా పేల్చుతూ కేకులు కట్ చేశారు. ఇక ఉదయం ఇంటిల్లిపాది ఆలయాలను దర్శించుకుని కొత్త సంవత్సరంలో తాము అనుకున్నది నెరవేరాలని దేవుళ్లను ప్రార్థించారు. నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి, రాజరాజేశ్వరి, వేణుగోపాలస్వామి, వెంకటేశ్వర స్వామి, సాయిబాబా ఆలయాలతోపాటు నృసింహకొండ, జొన్నవాడలోని కామాక్షితాయి, పెంచలకోనలోని లక్ష్మీనృసింహ స్వామి, బోగోలు మండలంలోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి తదితర ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మరోవైపు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారుల వద్దకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతల ఇళ్ల వద్దకు నాయకులు, కార్యకర్తలు క్యూ కట్టారు.


కావలి : ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వద్దకు క్యూ కట్టిన పోలీసులు


కావలిలో బాణసంచా పేలుళ్లు

● రాజకీయ కోలాహలం

కావలి : 2024 సంవత్సరాన్ని రాజకీయ నాయకులు ఎన్నికల సంవత్సరంగా గుర్తించారు. దీంతో వివిధ పార్టీల నేతలు తమ ఇళ్ల వద్దనే ఉంటూ అభిమానులతో నూతన సంవత్సర వేడుకలను రాజకీయ వేడుకలుగా మలుచుకున్నారు. కొందరు నాయకులు, ప్రజలు ఎవరి వద్దకు వెళితే ఏమవుతుందోనని నలిగిపోయారు. నెల్లూరు, కావలి, కందుకూరు, ఆత్మకూరు, కోవూరు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ తమ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు క్యూ కట్టారు. బొకేలిచ్చి, కేకులు కట్ చేయించి, సన్మానాలు, సత్కారాలతో హోరెత్తించారు.

అనుమతులిచ్చి.. కేసులు కట్టి!

నెల్లూరు (క్రైం) : నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాల విక్రయాల వేళలను పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మద్యం దుకాణాల్లో సాధారణ రోజుల్లో ఉదయం 10 నుంచి, నగరంలో 11 నుంచి రాత్రి 9 గంటల వరకు మద్యం అమ్మకాలు సాగిస్తారు. బార్లలో ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం విక్రయాలకు అనుమతులు ఉన్నాయి. అయితే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ శాఖ విక్రయ వేళలను పెంచింది. ఇదిలా ఉంటే ఎస్పీ డాక్టర్ కే తిరుమలేశ్వరరెడ్డి ప్రశాంత వాతావరణంలో నూతన సంవంత్సర వేడుకలు జరుపుకోవాలని, అర్ధరాత్రి అనవసరంగా రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తప్పవని ముందుగానే హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి 10 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రధాన కూడళ్లు, సెంటర్లలో పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నెల్లూరు నగరంలో పోలీసు యంత్రాంగం మొత్తం రోడ్లపై మోహరించింది. రాత్రి 11 దాటిన తర్వాత రోడ్లపైకి వచ్చిన వాహనాలను నిలిపి తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం దుకాణాలకు వెళుతున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వమే తాగండి అని మద్యం దుకాణాల వేళలు పెంచడం ఎందుకు.... మద్యం కొనుగోలు చేసే, బార్లలో సేవించో ఇళ్లకు వెళుతుంటే పట్టుకోవడం ఎందుకు అని మందుబాబులు ప్రశ్నిస్తున్నారు.


రాపూరు : పెంచలకోనలో భక్తుల రద్దీ


తల్లీ చల్లగ చూడు..!

ఇరు ప్రభుత్వాలతో మాట్లాడతా!

● తమిళ మత్స్యకారుల దాడులపై కేంద్ర మంత్రి పురుషోత్తం


మత్స్యకారులకు చెక్కు అందజేస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

బిట్రగుంట, జనవరి 1 : తమిళనాడు మత్స్యకారుల దాడులు, మత్స్య సంపద దోపిడీపై ఆ రాష్ట్ర ప్రభుత్వంతోపాటే ఏపీ ప్రభుత్వంతోనూ మాట్లాడి సమస్యను పరిష్కరించనున్నట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్థక, పాడి పరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రూపాలా స్పష్టం చేశారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్‌హార్బర్‌లో సోమవారం 10వ సాగర పరిక్రమ కార్యక్రమం జరిగింది. నౌకాయాన షిప్‌లో వచ్చిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల దంపతులకు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి. ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్‌బాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగపుత్రుల సమస్యలను ఎమ్మెల్యే, మత్స్యకార నేత గోవిందస్వామి వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హార్బర్ నిర్మాణంలో కొద్దిపాటి మార్పులు, పొడిగింపు, తుఫాన్ వంటి ప్రకృతి విపత్తుల్లో బోట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకుంటామన్నారు. బోట్లు నిలిచేందుకు మరోవైపు ప్లాట్‌ఫామ్ ఏర్పాటు విషయమై అధికారులతో మాట్లాడతామని చెప్పారు. ఇక తమిళనాడులోని కడలూరు ప్రాంత మత్స్యకారుల దాడులు, ఆంధ్రలోని మత్స్యసంపద దోచుకుపోవడంపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మత్స్యకారులకు రాయితీ రుణాల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు, జేడీ నాగేశ్వరరావు, జేసీ కూర్మనాథ్, తహసీల్దారు హేమంత్ కుమార్, సర్పంచు అంకమ్మ, బీజేపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

● కొత్త ఏడాదికి సమ్మెతో స్వాగతం


నెల్లూరు : గాంధీబొమ్మ కూడలి వద్ద నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

నెల్లూరు (సిటీ): ప్రపంచ వ్యాప్తంగా నూతన సంవత్సరానికి హంగు, ఆర్భాటాలతో ప్రజలంతా స్వాగతం పలకగా నెల్లూరులో మాత్రం మున్సిపల్ కార్మికులు సమ్మెతో స్వాగతం పలికారు. అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న తమను పర్మినెంట్ చేయాలన్న ఏకైక డిమాండ్‌తో 7 రోజులుగా సమ్మె బాటపట్టిన పారిశుధ్య కార్మికులు ఆదివారం అర్ధరాత్రి దాటక కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూనే జగన్ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు నగరంలోని గాంధిబొమ్మ కూడలి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, జనసేన నాయకుడు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అంతన్నావ్.. ఇంతన్నావో జగనన్న..!

పాటలు పాడి, నృత్యం చేస్తూ అంగన్‌వాడీల నిరసన


నెల్లూరు : పాటలు పాడుతూ నృత్యం చేస్తున్న అంగన్‌వాడీలు

నెల్లూరు(వైద్యం) జనవరి 1 : 'అంతన్నావ్.. ఇంతన్నావో జగనన్న.. ఇచ్చిన హామీలు ఏమయ్యాయో జగనన్న' అంటూ అంగన్‌వాడీలు పాటలు పాడుతూ నృత్యం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న ఆందోళన సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నెల్లూరులోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అంగన్‌వాడీలు పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను సానుకూలంగా పరిష్కరించకపోగా ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగుతోందని మండిపడ్డారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహనా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేస్తోందని, ఇకనైనా కక్షసాధింపు ధోరణి మానుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సునీత, రజనీ, రమ, సుజాత పాల్గొన్నారు. కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, అనం తసాగరం తదితర ప్రాంతాల్లోనూ అంగన్‌వాడీలు పాటలు పాడి, నృత్యం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.


ఆత్మకూరులో కోలాటం...


అనంతసాగరంలో పండరి భజనతో నిరసన


కావలి : సమ్మెలో పాల్గొన్న బాలికలు

నేటి నుంచి మళ్లీ సురక్ష

- ఆర్నెళ్లపాటు రెండోవిడత వైద్యశిబిరాలు
- మొదటి విడతలోనే అభాసుపాలు
- 3 లక్షలమందికి సేవలందించినట్లు గొప్పలు
- ఇప్పటికీ అందని నిర్వహణ ఖర్చులు
- వైద్యసేవలూ అంతంత మాత్రమే!
- రెండో విడత కోసం ప్రణాళికలు
- ఎన్నికల కోసమేనంటూ ప్రతిపక్షాల విమర్శలు

నెల్లూరు (వైద్యం), జనవరి 1 : 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడత కార్యక్రమం మంగళవారం జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఆర్నెల్లపాటు వైద్యశిబిరాలు నిర్వహించేలా వైద్యాధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే, కార్యక్రమ నిర్వహణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● తొలివిడతే అభాసుపాలు

మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గత ఏడాది సెప్టెంబరు 30వ తేదీన మొదలై నవంబరు 15వ తేదీ వరకు సాగింది. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, ఈ శిబిరాలకు రోగులకు తరలించే బాధ్యతను వైసీపీ నాయకులతోపాటు గ్రామ, వార్డు వలంటీర్లు చేపట్టారు. మొత్తం 45 రోజులపాటు 663 వైద్య శిబిరాలు నిర్వహించగా, 3 లక్షల మంది పాల్గొన్నట్లు వైద్యులు గొప్పగా చెబుతున్నారు. వీరిలో 7700 మందిని మెరుగైన వైద్యం కోసం ఏరియా, జిల్లా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు సిఫారసు చేసినట్లు వెల్లడించారు. ఇక 5,111 మందిని కంటి శుక్లాలు శస్త్రచికిత్సలకు ఎంపిక చేయగా, వీరిలో 45 శాతం మందికిపైగా చికిత్సలు అందించలేదు. వీరినే ప్రస్తుతం నిర్వహించనున్న శిబిరాలలో ఎంపిక చేస్తారన్న విమర్శలు లేక పోలేదు. 160 రకాల మందులను రోగులకు అందిస్తున్నామని, 26 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. అయితే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, రక్తపోటు, మధుమేహం, కంటిపరీక్షలు, రక్తం గ్రూప్ వంటి పరీక్షలు మాత్రమే చేసినట్లు తెలుస్తోంది. ఇతర పరీక్షల కోసం శాంపిల్స్ సేకరించి వైద్య పరీక్షలకు పంపించారు. వీటిలో చాలా వరకు ఇంతవరకు పరీక్ష ఫలితాలు రాలేదన్న విమర్శలు ఉన్నాయి. పైగా ఈ వైద్య శిబిరాల నిర్వాహణకు చాలాచోట్ల సర్పంచ్‌లు చేసిన ఖర్చు నేటికి రాలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

● ఆర్నెళ్ల పాటు నిర్వహణ

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జూన్ వరకు ఉంటుందని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తోంది. అయితే, మార్చి లేదా ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో ఈ శిబిరాల నిర్వహణ ఎలాగని వైద్యాధికారులు చెబుతున్నారు. అంతేగాక ఫిబ్రవరి, మార్చి లో ఎన్నికల కోడ్ రానుండటంతో ఈ శిబిరాలు నిర్వహణ సాధ్యం కాదని వెల్లడిస్తున్నారు. పైగా ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో దానిని తగ్గించుకునేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.



ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం

మంగళవారం నుంచి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనుంది. 3వ తేదీన పట్టణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ప్రారంభ మవుతాయి. వంతుల వారీగా మండలాలను ఎంపిక చేసి ఈ శిబిరాలు నిర్వహిస్తున్నాం. 6 నెలలపాటు జరిగే వైద్య శిబిరాలలో ప్రత్యేక వైద్యులను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

- డాక్టర్ పెంచలయ్య, డీఎంహెచ్‌వో

● ఆసుపత్రుల్లో వైద్యుల మాటేమిటి?

ఈ శిబిరాల వల్ల జిల్లాలో ఉన్న 52 ప్రాథమిక ఆసుపత్రులలో ఉన్న ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితోపాటు ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి, కావలి, కందుకూరు ఏరియా ఆసుపత్రులు, 10 సామాజిక ఆరోగ్య కేంద్రాల నుంచి కూడా స్పెషలిస్ట్ వైద్యులను కూడా ఈ శిబిరాలకు తరలిస్తుండటంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

నూతనోత్సాహం

కావలిటౌన్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు కావలిలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి తర్వాత యువత హ్యాపీ న్యూఇయర్ అంటూ కేరింతలు కొడుతూ బాణసంచా పేల్చి సంబరాలు చేసుకుంది. ఉదయం ముసునూరులోని ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు కేక్‌కట్ చేయించారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఎమ్మెల్యేను పూలమాలలు, బొకేలు, శాలువాలతో సత్కరించారు.



కందుకూరులో తెలుగు మహిళలతో ఇంటూరి

డీఎస్పీ వెంకటరమణ, పోలీసు అధికారులు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీవో, తదితర శాఖల అధికారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు నివాసంలో నేతలు, కార్యకర్తలతో సందడి నెలకొంది. మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌నాయుడును పట్టణ ప్రముఖులు పార్టీలకతీతంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

● అమలు కాని పోలీసుల ఆదేశాలు

కావలి : నూతన సంవత్సర వేడుకల నిర్వహణపై డీఎస్పీ ఎం. వెంకటరమణ ఇచ్చిన ఆదేశాలు అమలు కాలేదు. ఎవరూ రోడ్ల మీద కేక్‌లు కట్ చేయటం, బాణసంచా కాల్చటం, మద్యం సేవించి తిరగటం చేయరాదని ఆయన ఆదేశించారు. కానీ డీఎస్పీ కార్యాలయం, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో ఆదివారం అర్ధరాత్రి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేత ఆయన అనుచరులు రోడ్డుపైనే భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు.అయినా పోలీసులు కిమ్మనలేదు.



కావలి : మాలేపాటిని సత్కరిస్తున్న టీడీపీ నేతలు

● గుడ్లూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం, వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ఎంపీడీవో రాజశేఖర్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ మారుతీరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లింగసముద్రం : లింగసముద్రం, పెదపవని, చినపవని, మొగిలిచెర్ల తదితర గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి యువకులు వీధుల్లోకి వచ్చి కేరింతలు కొడుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద సోమవారం ఎస్సై ఎం బాజీబాబు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కందుకూరు వెళ్లి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మహిళలు లింగసముద్రం, మొగిలిచెర్లలలోని అయ్యప్పస్వామి, దత్తాత్రేయస్వామి ఆలయాలతో పాటు ఇతర దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జలదంకి : మండలంలోని జమ్మలపాలెం ఉన్న శ్రీసాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. విజేతలకు నగదు బహుమతులను అతిథుల చేతుల మీదుగా కాలేజీ కరస్పాండెంట్ దశరదరామిరెడ్డి అంద చేయించారు. పాల్గొన్నవారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కావలి మాజీ కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి. వైద్యఆరోగ్య శాఖ అధికారి నరసారెడ్డి, విశ్రాంత బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఆంజనేయులు చేవూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : ఇస్కపల్లిలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు నివాసంలో అధికారులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయన్ను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళి, కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, ఎంపీడీవో జ్యోతి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ ఏడాది టీడీపీలో జోష్ కనిపించింది. టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక కార్యాలయంలో అందుబాటులో ఉండగా, నియోజకవర్గంలోని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాల చిన్నారుల మధ్య ఇంటూరి భారీ కేక్‌ను కట్‌చేశారు. యూటీఎఫ్ నాయకులు నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలపగా, అనంతరం యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సాయంత్రం దివ్యాంగుల పాఠశాలలోని చిన్నారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం తన నివాసంలో ఆయన సతీమణి, తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్యలను మహిళలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో నాయకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య, వేముల గోపాలరావు, మాదాల లక్ష్మీనరసింహం, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ఇంటూరి రాజేష్ కార్యాలయం వద్ద మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ గట్టమనేని చెంచురామయ్య తదితరులు ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి, విందు ఏర్పాటు చేశారు. వైసీపీ ఎమ్మెల్యే మహీధర రెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు వేడుకలకు దూరంగా ఉన్నారు.



ఉదయగిరి శివాలయంలో పూజలు

● బాబుకు శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం కుటుంబ సమేతంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపిందన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పొనుగోటి మౌనిక, జడ్పీటీసీ ఇంటూరి భారతిలకు ఎంపీడీవో రఫీక్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జడ్పీటీసీ సలహాదారు హరిబాబు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రం : మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావుకు సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోపాలరావు స్వగ్రామమైన మొగిలిచర్లకు పలువురు నేతలు తరలివెళ్లి పుష్పగుచ్ఛాలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన్ను కలిసిన వారిలో అంగిరేకులపాడు మాజీ సర్పంచి ముప్పరాజు వెంకటేశ్వర్లు, నాయకులు శికాకొల్లు బాబూరావు, ఎం. శేషయ్య, డీ కనకయ్య, పీ వెంకటేశ్వర్లు, పీ శ్రీకాంత్, డీ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కొండాపురం : ఆదివారం రాత్రి నుంచే యువకులు కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కేకును కట్‌చేసి ఎంపీడీవో ఎమ్.బ్రహ్మయ్యను సన్మానించారు.

ఆత్మకూరు : దేవాలయాలు, చర్చిలు, మసీదులు కొత్త సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, అలగనాథస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, అభయాంజనేయస్వామి ఆలయం, శివాలయం, సాయిబాబా మందిరం, కాశీనాయన ఆశ్రమం భక్తులతో నిండిపోయాయి. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్‌రెడ్డిని పలువురు నేతలు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అభిరామ్ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్ ఆవరణలో వైద్య సిబ్బంది, అభిమానులు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ శ్రామణ్‌కుమార్, డాక్టర్ దీప్తి మేకపాటిలకు వైద్యశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సంగం : స్థానిక శివాలయం, అంజనేయస్వామి, సాయిబాబా ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకున్నారు. వంగల్లులోని భీమేశ్వరాలయం, దువ్వూరులోని కోటేశ్వరాలయం, అ న్నారెడ్డిపాళెంలోని ఆత్మరామస్వామి ఆలయాలు, కోలగట్లలోని నాగారపమ్మ, తిరుమనకొండలోని రాజరాజేశ్వరిదేవి సమేత కాశీ విశ్వేశ్వరాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అనంతసాగరం : అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది కేక్‌కట్ చేశారు.

మర్రిపాడు : ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బ్రాహ్మణపల్లిలోని స్వగృహంలో ఉండటంతో నియోజకవర్గంలోని నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉదయగిరి రూరల్ : గండిపాళెం, గుడినరవ, లింగాలదొనక్షేత్రం, కుర్రపల్లిగడ్డ, అర్లపడియ, సున్నంవారిచింతల, అప్పసముద్రం గ్రామాలతోపాటు ఉదయగిరిలోని పార్వతిపరమేశ్వరి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.

ఉదయగిరి : ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి ఆయన ని వాసంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పుష్పగు చ్ఛాలు, శాలువాలు, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మూలె పద్మజావినయ్‌రెడ్డిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ టీ గోపికృష్ణ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు.

దుత్తలూరు (ఉదయగిరి రూరల్) : నియో జకవర్గ వైసీపీ సమన్వయ



ఉదయగిరి : ఎమ్మెల్యే మేకపాటికి శుభాకాంక్షలు తెలియచేస్తున్న అధికారులు, నాయకులు

కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి స్థానిక జేఎస్ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, పలు శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు.

వరికుంటపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల నుంచి సచివాలయ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కార్యాలయానికి చేరుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



ఆత్మకూరు : ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది



గుడ్లూరు ఆరోగ్య కేంద్రంలో..



చంద్రబాబును కలిసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



అల్లూరులో బీద మస్తాన్‌రావు



సంగం : సంగమేశ్వరాలయంలో పూజలు



మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తూ..

సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీల కోలాటం

కావలి టౌన్, జనవరి 1: అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా సోమవారం దీక్షాశిబిరంలో తమ పిల్లలను కూర్చొబెట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం కోలాటమాడి ఆందోళన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల యూనియన్ నేతలు రఘురావమ్మ, సుభాషిణి రజిత, ఎస్‌కె ఆష, కళావతి, వరలక్ష్మి, సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పసుపులేటి పెంచలయ్య, కార్మిక సంఘం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరి రూరల్: నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

ఆత్మకూరు : పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం కోలాటంతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

అనంతసాగరం: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్‌వాడీల నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు వారికి సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలు పాడుతూ పండరి భజన చేశారు.

ఉదయగిరి రూరల్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకుడు కాకు వెంకటయ్య అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాళ్లు చాంద్‌బేగం, ప్రమీలా, పద్మ, అంగన్‌వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన



కావలిటౌన్: ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు



ఆత్మకూరు : సీఐటీయు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కావలిటౌన్, జనవరి 1: మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్ శిబిరాన్ని ప్రారంభించారు. గౌరవాధ్యక్షుడు పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు తురక శీనయ్య, ఓ రమేష్, బీ రమేష్, మల్లికార్జున, బాబు, రాజేశ్వరి, అనిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరులో మున్సిపల్ కార్మికుల సమ్మె సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయు, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

తూ తూ మంత్రంగా ప్రత్యేక పారిశుధ్యం పనులు



సిమెంటు రోడ్డుపై నిలిచిన మురుగునీరు

వలేటివారిపాలెం, జనవరి 1 : మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా చేపడుతున్నారు. సైడు కాలువల్లో పూడిక తీయడం లేదు, మురుగునీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవడంలేదు. మురుగునీటి కుంటల్లో బ్లీచింగ్ చల్లడంలేదు. ఫాగింగ్ చేయడంలేదు. వాటర్‌ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయడంలేదు.దీంతో గ్రామీణులు ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా రహదారులు
● వాహనదారుల ఇక్కట్లు



కలిగిరి-సంగం రహదారి దుస్థితి

కలిగిరి, జనవరి 1 : కలిగిరి నుంచి సంగం, కొండాపురం మార్గాల్లో రహదారులన్నీ గుంతలమయంగా మారి, ప్రయాణం చేయడానికి వీలులేకుండా పోయాయి. తారు రోడ్లు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయి మట్టి రోడ్లుగా దర్శనమిస్తున్నాయి. ఈ మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలిగిరి నుంచి సంగం మార్గంలో పాతనాపురం నుంచి హసనాపురం వరకు సుమారు 8 కి.మీ. మేర రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. తూతూ మంత్రంగా తాత్కాలిక మరమ్మతులు నిర్వహించడంతో అది మూణ్నాళ్ల ముచ్చటగామారి, నెల తిరిగే లోపు భారీ గుంతలు దర్శనమిస్తున్నాయి. ఈ మార్గంలో ప్రయాణించాలంటే పలువురు హడలిపోతున్నారు. నిత్యంవందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నా రహదారికి కనీస మరమ్మతులు చేయలేదు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా వెంగమాంబ ఇరుముడుల మహోత్సవం



ఊరేగింపుగా వెళుతున్న వెంగమాంబ భక్తులు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జనవరి 1: నర్రవాడ వెంగమాంబ పేరంటాలు దీక్ష చేపట్టిన భక్తులు సోమవారం మండలంలోని వడ్డిపాళెంలో ఇరుముడుల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వడ్డిపాళెం నుంచి నర్రవాడ వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా చేరుకుని అమ్మవారికి ఇరుముడులు సమర్పించారు. ఆలయం ఆవరణలో మహాకుంకుమ, పడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నట్లు గురుస్వామి మేడేపల్లి మాల్యాద్రి తెలిపారు.

గిన్నీస్ బుక్‌లో కావలి చిన్నారులకు చోటు

కావలి, జనవరి 1: స్థానిక శ్రీమేధ నృత్య కళానిలయానికి చెందిన చిన్నారులు కూచిపూడి నృత్యప్రదర్శనలో ప్రతిభ చూపి గిన్నీస్‌బుక్‌లో చోటు సంపాదించారు. దీంతో ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు సోమవారం వారిని అభినందించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొన్నారు. గిన్నీస్‌బుక్‌లో చోటు సాధించిన వారిలో గీతికా హాసిని, పామూరు మోక్షిత, హనిష, నేహ, డనికా, జాశ్రీత, సమన్వి, నిత్య, నైనిక, శ్రీజలు ఉన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు అన్యాయం : టీడీపీ

ఉదయగిరి, జనవరి 1: మాజీ ఏఎంసీ ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మరో ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం అన్యాయమని టీడీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నల్లిపోగు రాజా దుయ్యబట్టారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ నాయకుడు ఎలీషాకుమార్ చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. జాతీయ మానవహక్కుల రక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి శ్రీరాములు మాట్లాడుతూ అధికార పార్టీ దౌర్జన్యాలను ఎండగడతామన్నారు. అట్రాసిటీ కేసు నమోదు చేయడం దారుణమని, వెంటనే కేసును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బయ్యన్న, బొజ్జా నరసింహులు, నల్లిపోగు నరసింహులు, ఓబులరెడ్డి, నారాయణరెడ్డి, గడ్డం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్లిపోగు రాజా

వైఎస్ఆర్ బీమా అందజేత

లింగసముద్రం, జనవరి 1: మండలంలోని వీఆర్ కోట లో గత నెల 30న గుండెపోటుతో మృతిచెందిన కామినేని మోహన్‌రావు(45)అంత్యక్రియల కోసం వైఎస్ఆర్ బీమా కింద రూ.10 వేలు సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ బీమా పథకం కింద ఇంకా రూ.90 వేలు వస్తాయని, ఆ నగదును ఆయన భార్య బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వెల్ఫేర్ అసిస్టెంట్ సీహెచ్ శివరామ్ చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి విడుదలపై కలెక్టర్‌తో రాజారెడ్డి భేటీ

జలదంకి, జనవరి1: సోమశిల జలాలు మండలానికి విడుదల చేసే విషయమై కలెక్టర్ హరినారాయణన్‌తో సోమవారం సాయంత్రం నెల్లూరులో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితో కలసి చర్చించారు. ఐఏబీలో కావలి కాలువకు 3టీఎంసీలు కేటాయిస్తూ సాగునీటిని ఎస్‌వీపాలెం మేజర్ వరకే పరిమితం చేశారు. దీంతో జలదంకి మండలానికి కేటాయింపులు చేయకపోవడంతో కలెక్టర్‌తో చర్చించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు మండల నేతలు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



గాయపడిన హరికృష్ణ

వలేటివారిపాలెం, జనవరి 1: మోటారుబైకుపై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని చుండి గ్రామ సమీపంలో సోమవారం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లా పామూరు మండలం బూదవాడకి చెందిన పోతినేని హరికృష్ణ తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు, హరికృష్ణ బూదవాడ నుంచి వలేటివారిపాలెం వైపు వేగంగా వెళ్తూ మోటారుబైకు అదుపుతప్పి చుండి సమీపంలో బోల్తా పడింది. ఆ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. హరికృష్ణను 108లో కందుకూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేర్చారు. ఎస్ఐ బాలమహేంద్రనాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

ఉదయగిరి, జనవరి 1: మండలంలో మంగళవారం నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంపీడీవో ఈశ్వరమ్మ సోమవారం తెలిపారు. మంగళవారం వెంగళరావునగర్, 9న గుడినరవ, 23న కొండాయపాళెం, 30న నేలటూరు, ఫిబ్రవరి 2న కృష్ణంపల్లి, 16న శకునాలపల్లి, 23న బండగానిపల్లి, మార్చి 1 జీ.చెరువుపల్లి, 15న ఉదయగిరి-1, 22న ఉదయగిరి-2, ఏప్రిల్ 12న ఉదయగిరి-3, 19 అప్పసముద్రం సచివాలయాల పరిధిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇందుకు సంబంధించి వైద్య, పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

పలువురికి విష్ణు పరామర్శ

అల్లూరు, జనవరి 1 : వివిధ సమస్యలతో బాధపడుతున్న తన అభిమానులను మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం సాయంత్రం పరామర్శించారు. మండలంలోని సింగపేటకు చెందిన దంపూరు మల్లికార్జున అనారోగ్యంతో చికిత్స పొంది స్వగ్రామానికి రావడంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే గ్రామంలోని పలువురిని పరామర్శించారు. అల్లూరులో బిసి కాలనీకి చెందిన నాయుడు మల్లికార్జున గతేడాది మృతిచెందడంతో కుటుంబ సభ్యులు విదేశాల నుంచి రాగా వారితో మాట్లాడారు.



మల్లికార్జున కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విష్ణు

కావలి వన్‌టౌన్ సీఐగా రాజేష్



కావలి రూరల్, జనవరి 1: వన్‌టౌన్ పట్టణ సీఐగా మునిపల్లి రాజేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కావలి రూరల్ సీఐగా ఉన్న రాజేష్ బదిలీపై వన్‌టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు రాగా, అక్కడ సీఐగా పనిచేస్తున్న కే శ్రీనివాసరావు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

వింజమూరు, జనవరి 1 : వింజమూరు మండలంలోని అశోక్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మల్లెల తిరుమలేశు మాదిగ ఆధ్వర్యంలో మాసిలామణి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాతమాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోచిపాతల ఆనంద్‌మాదిగ, ఎంఎస్పీ నాయకులు గంగపట్ల వెంగళరావు, చెంచల రాకేష్, మల్లెల రాజశేఖర్, జి.రవీంద్ర, జి సురేష్, జి పెంచలరావు, తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

క్రికెట్ టోర్నమెంట్ విజేత ఏఎస్ఆర్ జట్టు

ఆత్మకూరు, జనవరి 1: పట్టణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్‌లో ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు ఆత్మకూరు జోన్ విన్నర్‌గా విజయకేతనం ఎగరవేసింది. చివరి రోజు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల జట్టుపై ఏఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో జట్టును కళాశాల కరస్పాండెంట్ ఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి, డైరెక్టర్ ప్రసాద్ అభినందించారు.



విజేతగా నిలిచిన ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు